విలేకరులు కావలెను
చట్టం మీ చుట్టం జాతీయ తెలుగు దిన పత్రిక
ప్రతి క్షణం ప్రజల పక్షం నిలబడే
చట్టం మీ చుట్టం దినపత్రికకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల
వ్యాప్తంగా విలేకరులు కావలెను.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
9581419999

చట్టం మీ చుట్టం
జాతీయ తెలుగు దిన పత్రిక

## మే 31తో ముగియనున్న వేసవి సెలవులు!



ఇంటర్ విద్యార్థులకు వేసవి సెలవుల ముగింపు తేదీలు ఖరారు అయ్యాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మే 31తో

మిగతా 2వ పేజీలో..

సంపుటి : 14 • సంచిక : 130 Simultaneously Published from Kurnool AP &TS, Bengaluru, Mumbai, Chennai, Kerala, Patna, Kolkata & Delhi సోమవారం 25 మే 2026 • పేజీలు : 8 • వెల 2/-

# రిజర్వేషన్లతో కొందరికే లబ్ధి !

**చట్టం** :స్వాతంత్ర్యం లభించి 80ఏళ్లకు చేరువలో ఉన్నాం. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ప్రజలు త్యాగాలు చేస్తుంటే కొందరు ఫలితాలు అనుభవిస్తున్నారు. ముఖ్యంగా భారతదేశంలో రాజకీయ నేతలు, ప్రజాప్రతినిధులు అనుభవిస్తున్న లగ్జరీ జీవితం అంతా ఇంతా కాదు. ఒక్కసారి ఎమ్మెల్యే, ఎంపి అయితే చాలు..జీవితాంతం సుఖంగా బతికేయవచ్చన పరిస్థితి ఏర్పడింది. పేరుకే ప్రజాస్వామ్యం కానీ.. అదృష్టమంతా ప్రజాప్రతినిధులదే. అధికారాన్ని గుప్పిట్లో పెట్టుకుని ప్రజలను ఓట్లేసే పురుగుల్లా చూస్తున్నారు. కొన్ని తాయిలాలు ప్రకటించి, మొత్తం అధికారం, ఆర్థిక స్వేచ్ఛ వారు అనుభవిస్తున్నారు. అందుకే ప్రజల్లో నివురుగప్పిన నిప్పులా ఉన్న ఆగ్రహం అప్పుడప్పుడు కట్టలు తెంచుకుంటోంది. ఒక్కోసారి చిన్న సమస్యగా ఉన్న వ్యవహారం పెద్ద ఎత్తున ఉవ్వెత్తున ఎగిసి పడుతోంది. ఇటీవల కాక్రోచ్ జనతా పార్టీ ఇందుకు నిదర్శనంగా చెప్పుకోవాలి. ప్రజల్లో ఏమూలో దాగివున్న ఆగ్రహం ఇలా బయటకు వస్తోంది. వివిధ రూపాల్లో ఉన్న వ్యతిరేకత ఒక్కటైతే రాజకీయ పార్టీల నేతలు తట్టుకోవడం కష్టం. అనేక దేశాల్లో ఇలాగే ప్రజాగ్రహం కట్టలు తెంచుకున్న సంగతి చూశాం. నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక, వెనిజులా తదితర దేశాల్లో ప్రజల ఆగ్రం ఎలా పరిణమించిందో చూశాం. అందువల్ల పాలకులు ప్రజాసంక్షేమం కోరి నిర్ణయాలు తీసుకోవాలి. వాటిని ఆచరణలో పెట్టాలి. నిరంతరం సమస్యలతో పోరాడుతున్న ప్రజలను పట్టించుకోవాలి. తమ సుఖం కాదు..ప్రజల సంక్షేమం



ముఖ్యమని గమనించాలి. ధాన్యం కొనుగోలల్లు కావచ్చు, ఫీజుల మోత కావచ్చు...నిరుద్యోగం కావచ్చు...ఇలా అనేక సమస్యలపై ప్రజల్లో ఆందోళనలు గూడుకట్టుకుని ఉన్నాయి. అంఉదకే తరతరాలుగా అధికారంలో తామే ఉండాలన్న కుటిల రాజకీయాలు మానాలి. ఇకపోతే తాజాగా సుప్రీం ధర్మాసనం రిజర్వేషన్ల తీరుపై అసహనం వ్యక్తం చేసింది. దీనిపై చర్చ జరగాలి. చట్టసభల్లో ఇలాంటి వాటిపై చర్చించాలి. కొందరే రిజర్వేషన్ల ఫలాలు అనుభవించడంపై సుప్రీం సంచలన వ్యాఖ్యలు చేసింది. కొందరే వీటిని పదేపదే అనుభవించడం ద్వారా మిగతావారికి అడ్డుపడుతున్నారని అభిప్రాయపడింది. గతంలో సిజెఐగా పనిచేసిన బిఆర్ గవాయ్ కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. క్రిమిలేయర్ ఉండాలని ఆయన ఆనాడు అభిప్రాయ పడ్డారు. కొందరు రిజర్వేషన్లు అనుభవించాక, తమ కుటుంబంలోని వారంతా అదే రిజర్వేషన్ల మెట్లెక్కాలని చూస్తున్నారు. తాజాగా ఇప్పుడు సుప్రీం ధర్మాసనం కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేసింది. వెనుకబడిన తరగతుల్లోని ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందిన కుటుంబాల పిల్లలకు రిజర్వేషన్ ప్రయోజనాలను కొనసాగించాలని కోరడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. ఉన్నత స్థితికి చేరుకున్న కుటుంబాలు పదేపదే రిజర్వేషన్ ప్రయోజనాలు పొందడంపై ఆందోళన వ్యక్తం చేసింది. ఎందుకంటే ఇలా ర ఇజర్వేషన్లు పొందిన వారు రాజకీయంగా వారే స్థిరపడిపోతున్నారు. ఉన్నత శ్రేణి ఉద్యోగులు సాధించిన ఐఎఎస్, ఐపిఎస్‌లు కూడా తమ పిల్లకు రిజర్వేషన్లు పొందుతున్నారు. దీనినే సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. దేశంలో రిజర్వేషన్ల ఫలాలు అందుకొని సామాజికంగా, ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరిన కుటుంబాలు.. తరతరాలుగా అదే కోటాను కోరుకోవడంపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 'తల్లిదండ్రులు ఇద్దరూ ఐఏఎస్ అధికారులై, ప్రభుత్వ సర్వీసుల్లో ఉంటూ పూర్తి స్థాయిలో స్థిరపడినప్పుడు, ఇక వారి పిల్లలకు రిజర్వేషన్ల కోటా ఎందుకని అత్యున్నత న్యాయస్థానం సంచలన ప్రశ్నలు సంధించింది. ఇది చర్చించాలి. లేకుంటే ప్రజల్లో ఇలాంటి వ్యత్యాసాలపైనా వ్యతిరేకత వస్తుంది. ఎక్కడో ఒకచోట దీనికి చెక్ పెట్టాలి. రిజర్వేషన్లు ఎల్లకాలం కాదన్న నిజం బయటకు రావాలి. అవసరమైతే చట్టం చేయాలి. వెనుకబడిన వర్గాల్లోని 'క్రీమిలేయర్' పరిమితులు, రిజర్వేషన్ల మినహాయింపులపై దాఖలైన పిటిషన్లను విచారించిన సందర్భంగా జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. విచారణ సందర్భంగా జస్టిస్ బి.వి. నాగరత్న మాట్లాడుతూ.. విద్య, ఆర్థిక సాధికారత ద్వారా సమాజంలో ఒక స్థాయి లభిస్తుందని పేర్కొన్నారు. 'రిజర్వేషన్ల ద్వారా ఒకసారి ఉన్నత స్థాయికి చేరుకున్నాక కూడా, మళ్లీ వారి పిల్లల కోసం రిజర్వేషన్ కోటాను ఆశించడం సరికాదన్నారు. ఇలాగైతే మనం రిజర్వేషన్ల వ్యవస్థ నుంచి ఎప్పటికీ బయటపడలేం. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించాల్సి ఉందని వ్యాఖ్యానించారు. ఒక వ్యక్తి సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉండవచ్చని.. కానీ, రిజర్వేషన్ల ప్రయోజనం పొంది తల్లిదండ్రులు

మిగతా 2వ పేజీలో..

## మెటాలో చైనా ఉద్యోగుల ఆధిపత్యం..మాజీ ఇంజినీర్ జెరెమీ బెర్నియర్ సంచలన వ్యాఖ్యలు!





**చట్టం** : ప్రముఖ సామాజిక మాధ్యమ దిగ్గజం 'మెటా'లో చైనా ఉద్యోగుల ఆధిపత్యం ఎక్కువగా ఉందంటూ ఆ సంస్థ మాజీ ఇంజినీర్ జెరెమీ బెర్నియర్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల మెటాలో జరిగిన లేఆఫ్‌ల (ఉద్యోగుల తొలగింపు) ప్రక్రియలో భాగంగా బెర్నియర్ తన ఉద్యోగాన్ని కోల్పోయారు. ఈ నేపథ్యంలో ఆయన స్పందిస్తూ, ముఖ్యంగా మెటా యాడ్స్ ఎంఆర్ఎస్ విభాగాల్లో చైనా దేశానికి చెందిన ఉద్యోగులే అత్యధిక సంఖ్యలో ఉన్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా, సంస్థలో అధికారిక సమావేశాలు ముగిసిన తర్వాత చైనా ఉద్యోగులు ఎక్కువసేపు తమ మాతృభాష అయిన 'మాండరిన్' లోనే మాట్లాడుకుంటూ ఉంటారని బెర్నియర్ వెల్లడించారు. దీనివల్ల ఆయా సమావేశాల్లో పాల్గొనే ఇతర దేశాలకు చెందిన ఉద్యోగులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని, తాము ఒంటరిగా మిగిలిపోయామనే భావన వారిలో కలుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న ఒక ప్రతిష్టాత్మక సంస్థలో ఇలాంటి వాతావరణం ఉండటం సరికాదనే కోణంలో

మిగతా 2వ పేజీలో..

## తెలంగాణలో ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు.. రైతులకు భారీ మినహాయింపు!



**చట్టం** : తెలంగాణలో ప్రీపెయిడ్ విద్యుత్ స్మార్ట్ మీటర్లు అమల్లోకి రానున్నాయి. విద్యుత్ పంపిణీ వ్యవస్థను మెరుగుపరచడానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్‌డీఎస్ఎస్ పథకంలో చేరాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఈ పథకం ద్వారా వినియోగదారులందరికీ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయనున్నారు. అయితే ఈ ప్రక్రియలో రైతులకు మాత్రం ప్రభుత్వం పూర్తి మినహాయింపు ఇచ్చింది. సాగునీటి కనెక్షన్లకు ఎటువంటి స్మార్ట్ మీటర్లు ఉండవని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ నిర్ణయం వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

**స్మార్ట్ మీటర్ల ఖర్చుపై పూర్తి స్పష్టత**

స్మార్ట్ మీటర్ల ఏర్పాటు వల్ల వినియోగదారులపై ఎలాంటి అదనపు భారం పడదు. ఈ ప్రాజెక్టుకు అయ్యే మొత్తం ఖర్చును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 60:40 నిష్పత్తిలో భరించనున్నాయి. విద్యుత్ సంస్థల ఆదాయ వ్యయాల మధ్య వ్యత్యాసాన్ని తగ్గించడం ద్వారా మెరుగైన సేవలు అందించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం. గతంలోనే దీనిపై ఒప్పందం జరిగినా, ఇప్పుడు దానిని అమలు చేసేందుకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. విద్యుత్ ఛార్జీల పెంపు వంటి అంశాలు కేవలం విద్యుత్ నియంత్రణ మండలి నిర్ణయంపైనే ఆధారపడి ఉంటాయని అధికారులు తెలిపారు.

**రైతులకు విద్యుత్ కనెక్షన్లలో మినహాయింపు**

వ్యవసాయ రంగంలో విద్యుత్ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు

మిగతా 2వ పేజీలో..

## పిడుగురాళ్లలో అత్యధికంగా 48 డిగ్రీల ఉష్ణోగ్రత



ఆంధ్రప్రదేశ్‌లో ఎండలు మునుపెన్నడూ లేని విధంగా ముదిరిపోయాయి. రాష్ట్రవ్యాప్తంగా సూర్యుడు నిప్పుల వర్షం కురిపిస్తుండటంతో జనం విలవిలలాడుతున్నారు. ముఖ్యంగా పల్నాడు జిల్లాలోని పిడుగురాళ్లలో అత్యధికంగా 48.14 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదై రికార్డు సృష్టించింది. కేవలం పల్నాడు ప్రాంతమే కాకుండా, రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కూడా ఉష్ణోగ్రతలు 46 డిగ్రీల మార్కును దాటిపోయాయి. పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో 47.17 డిగ్రీలు, కృష్ణా జిల్లా నందివాడలో 47.1 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. ఉదయం 8 గంటల నుంచే ఎండ తీవ్రత మొదలై, మధ్యాహ్నానికి బయటకు రావాలంటేనే ప్రజలు జంకేలా నిప్పుల గాలి వీస్తోంది.

**ప్రజలకు విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరిక**

కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లోని మిగతా జిల్లాల్లోనూ ఇదే తరహా వాతావరణం కనిపిస్తోంది. ఏలూరు జిల్లా

మిగతా 2వ పేజీలో..

## తిరుపతిలో ఉద్రిక్తత.. భూమన ఇంటి ముట్టడికి స్వామీజీల యత్నం

**చట్టం** : తిరుపతిలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. టీటీడీపై ఆరోపణలు చేస్తున్నారంటూ వైసీపీ నేత, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఇంటిని ముట్టడించేందుకు సాధు సంత పరిషత్ స్వామీజీలు ప్రయత్నించారు. శిల్పారామం వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకున్న స్వామీజీలు భూమన నివాసం వైపు ర్యాలీగా కదిలారు. భూమన వ్యాఖ్యలు టీటీడీ పవిత్రతను దెబ్బతీసేలా ఉన్నాయని, భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని స్వామీజీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి వారిని అడ్డుకున్నారు.

**ఆరోపణల వెనుక కారణం**

టీటీడీ పరిపాలన, తిరుమల పవిత్రతపై భూమన చేసిన విమర్శలే ఈ గొడవకు ప్రధాన కారణంగా కనిపిస్తున్నాయి. అలిపిరి పరిసరాల్లోని శనీశ్వరుడి విగ్రహాన్ని మరోలా చిత్రీకరిస్తూ భక్తులను



తప్పుదోవ పట్టిస్తున్నారని స్వామీజీలు మండిపడ్డారు. భక్తి విషయంలో రాజకీయాలను దూరం ఉంచాలని, వెంకటేశ్వర స్వామి జోలికి రావద్దని స్వామీజీలు ఘాటుగా హెచ్చరించారు. ఈ పరిణామాలు ప్రస్తుతం తిరుపతి రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

## ఆ మూడు దేశాలకు వెళ్లొద్దు.. భారతీయులకు కేంద్రం హై అలర్ట్

### మూడు ఆఫ్రికా దేశాలకు వెళ్లొద్దని భారత పౌరులకు హెచ్చరిక

**చట్టం** : ఆఫ్రికాలో ఎబోలా వైరస్ వ్యాప్తి తీవ్ర ఆందోళన కలిగిస్తున్న నేపథ్యంలో భారత ప్రభుత్వం కీలక ట్రావెల్ అడ్వైజరీ జారీ చేసింది. డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ దేశాలకు అనవసర ప్రయాణాలు చేయొద్దని భారత పౌరులకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ సూచించింది.

**ఎబోలా వ్యాప్తితో అంతర్జాతీయ అత్యవసర పరిస్థితి**

కాంగో, ఉగాండా దేశాల్లో 'బుండిబుగ్యో' రకం ఎబోలా వైరస్ వ్యాప్తి చెందుతున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించింది. పరిస్థితి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని డబ్ల్యూహెచ్ఓ దీనిని అంతర్జాతీయ ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిగా ప్రకటించింది. ఆఫ్రికా సీడీసీ కూడా ఈ వైరస్ వ్యాప్తిపై హెచ్చరికలు జారీ చేసింది.

**వ్యాక్సిన్ లేకపోవడంతో పెరుగుతున్న భయం**

బుండిబుగ్యో రకం ఎబోలా వైరస్‌కు ప్రస్తుతం ఎలాంటి వ్యాక్సిన్ లేదా ప్రత్యేక చికిత్స

మిగతా 2వ పేజీలో..



## ఏపీలో కొత్తగా 1,050 ఎలక్ట్రిక్ బస్సులు



**చట్టం** : ఆంధ్రప్రదేశ్‌లో పర్యావరణహిత ప్రజా రవాణా దిశగా ఏపీఎస్ఆర్‌టీసీ ఒక భారీ అడుగు వేసింది. రాష్ట్రవ్యాప్తంగా కాలుష్యాన్ని తగ్గించి, ప్రయాణికులకు అత్యాధునిక సౌకర్యాలు అందించేందుకు వీలుగా రికార్డు స్థాయిలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. రాష్ట్రంలో పర్యావరణ కాలుష్యానికి చెక్ పెడుతూ, గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించే లక్ష్యంతో కొత్తగా ఏకంగా 1,050 ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆర్‌టీసీ ఉన్నతాధికారులు అధికారికంగా ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'పీఎం ఈ-బస్ సేవా' పథకంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు ఈ బస్సులు కేటాయించబడ్డాయి. ఈ అత్యాధునిక ఈ-బస్సులను రాష్ట్రంలోని ప్రధాన నగరాలైన విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, నెల్లూరు,

మిగతా 2వ పేజీలో..

## అమెరికా-ఇరాన్ అణు డీల్ ఖరారు.. యురేనియం అప్పగించేందుకు ఇరాన్ గ్రీన్ సిగ్నల్!

**చట్టం** :అంతర్జాతీయ రాజకీయాలలో ఎంతో కాలంగా నెలకొన్న ఉత్కంఠకు తెరదించుతూ అమెరికా, ఇరాన్ దేశాల మధ్య అణు ఒప్పందం దాదాపు ఖరారైనట్లు నివేదికలు వెలువడుతున్నాయి. ఇరాన్‌తో దౌత్యపరమైన డీల్ ముగింపు దశకు చేరుకుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వయంగా ప్రకటించిన నేపథ్యంలో, ఈ ఒప్పందంలో భాగంగా ఇరాన్ తన వద్ద ఉన్న సుసంపన్న యురేనియంను అప్పగించడానికి సూత్రప్రాయంగా అంగీకరించిందని అంతర్జాతీయ మీడియా వెల్లడించింది. ఇరు దేశాల మధ్య దశాబ్దాలుగా ఉన్న ఉద్రిక్తతలను తగ్గించే దిశగా ఇదొక చారిత్రాత్మక ముందడుగుగా విశ్లేషకులు



భావిస్తున్నారు.
ప్రముఖ అంతర్జాతీయ వార్తా సంస్థ 'న్యూయార్క్ టైమ్స్' ప్రచురించిన కథనం ప్రకారం, ఇరాన్ తన అణు కార్యక్రమాలను పరిమితం చేస్తూ తన వద్ద నిల్వ ఉన్న కీలకమైన యురేనియంను వదులుకోవడానికి సమ్మతించింది. అయితే, ఈ ఒప్పందంలో ఇంకా కొన్ని సాంకేతికపరమైన అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. ఇరాన్ అప్పగించే ఈ యురేనియంను ఏ దేశానికి తరలించాలి? లేదా అంతర్జాతీయ నిపుణుల సమక్షంలో ఇరాన్ భూభాగంలోనే దానిని పూర్తిగా తటస్థీకరించాలా అనే కీలక అంశాలపై ఇరు దేశాల ప్రతినిధుల

మిగతా 2వ పేజీలో..

## రొయ్యల ధరలు పడిపోవడంతో ఆక్వా రైతుల ఆవేదన

**చట్టం** : రొయ్యల ధరలు పడిపోవడంతో ఆక్వా రైతుల ఆవేదన అంతకంతకూ పెరుగుతోంది. పశ్చిమ గోదావరి జిల్లాలో కిలో ధర రూ. 30 నుండి రూ. 50 వరకు తగ్గడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒకప్పుడు లాభాలు తెచ్చిన ఈ పంట, ప్రస్తుతం పెట్టుబడి ఖర్చులు కూడా రాక అప్పుల భారంగా



మిగతా 2వ పేజీలో..

# రిజర్వేషన్లతో కొందరికే లబ్ది !

మొదటి పేజీ తరువాయి..

ఉన్నత స్థానాలకు వెళ్లినప్పుడు వారి పిల్లల పరిస్థితి మారుతుందని, ఇక్కడ ఒక సమతుల్యత అవసరమని కోర్టు స్పష్టం చేసింది. ఒకే కుటుంబంలో ఉన్నత వర్గాలే అన్ని అవకాశాలను చేజిక్కించుకుంటే, అదే వర్గంలోని అత్యంత వెనుకబడిన పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. రిజర్వేషన్ల ఫలాలు కేవలం కొందరికే పరిమితం కాకుండా, సమాజంలో కిందిస్థాయిలో ఉన్న చివరి వ్యక్తికి కూడా అందాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయపడింది. రాజకీయంగా ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లు పొందుతున్న వారు తమ కుటుంబాలకు కూడా రిజర్వేషన్ కోటాలో లబ్ది పొందుతున్నారు. ఒకే కుటుంబం నుంచి రిజర్వేషన్ల కోటాలో ఎన్నికై ఎమ్మెల్యేలు, ఎంపిలు అయి మంత్రి పదవులు అనుభవిస్తున్నారు. ఇలాంటి వారివల్ల పక్కన ఉన్నవారు ఎన్నటికీ రిజర్వేషన్లు పొందలేక పోతున్నారు. దీనిపై దేశవ్యాప్తం చర్చ జరగాలి. కాక్రోచ్ జనతాపార్టీ కూడా చర్చించాలి. వెనకబడిన తరగతుల్లోని ఆర్థికంగా, విద్యాపరంగా ఉన్నత స్థితిలో ఉన్న కుటుంబాలకు చెందిన పిల్లలకు రిజర్వేషన్లు ఎందుకని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. అలాంటి వారు కూడా రిజర్వేషన్లు కొనసాగించాలని కోరడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. కర్ణాటకకు చెందిన ఓ వ్యక్తి తల్లిదండ్రులిద్దరూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు అయినందున క్రీమీలేయర్ కిందకు వస్తారని.. రిజర్వేషన్ వర్తించదంటూ ఆ రాష్ట్ర హైకోర్టు తీర్పు ఇచ్చింది. దాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆ పిటిషన్‌పై శుక్రవారం జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌ల ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా రిజర్వేషన్లపై కీలక వ్యాఖ్యలు చేసింది. ఇప్పుడు రాజకీయాల్లోనూ రిజర్వేషన్లపై చర్చించాలి. అప్పుడే మిగతా వారికి రిజర్వేషన్ ఫలాలు దక్కుతాయి.

# మే 31తో ముగియనున్న వేసవి సెలవులు!

మొదటి పేజీ తరువాయి..

వేసవి సెలవులు పూర్తి కానున్నాయి. దీనితో జూన్ 1 నుంచి ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కాలేజీలు తిరిగి ప్రారంభం అవుతాయి. రెండు రాష్ట్రాల ఇంటర్ బోర్డులు ఇప్పటికే కొత్త విద్యా సంవత్సరానికి సంబంధించిన అకడమిక్ క్యాలెండర్‌లను సిద్ధం చేశాయి.

**అకడమిక్ ఇయర్ పని దినాల లెక్కలు ఇలా**

ఈ కొత్త విద్యా సంవత్సరంలో పని దినాల వివరాలను విద్యా శాఖ అధికారులు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి 232 పని దినాలు ఉంటాయి. అలాగే తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 224 పని దినాలను ఖరారు చేశారు. ఈ పని దినాల ఆధారంగానే కాలేజీల సిలబస్, పరీక్షల షెడ్యూల్ సాగుతుంది.

స్కూల్ విద్యార్థులకు జూన్ 11 వరకు సెలవులు

పాఠశాల విద్యార్థుల విషయానికి వస్తే వారికి మరికొన్ని రోజులు సెలవులు కొనసాగుతాయి. జూన్ 11 వరకు సెలవులు ఉన్నందున జూన్ 12 నుంచి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు తెరుచుకుంటాయి. విద్యార్థులందరూ సెలవుల తర్వాత మళ్ళీ చదువుపై దృష్టి పెట్టడానికి సిద్ధం కావాలని విద్యా సంస్థల యాజమాన్యాలు సూచిస్తున్నాయి.

# మెటాలో చైనా ఉద్యోగుల ఆధిపత్యం..మాజీ ఇంజినీర్ జెరెమీ బెర్నియర్ సంచలన వ్యాఖ్యలు!

మొదటి పేజీ తరువాయి..

ఆయన మాట్లాడారు.

జెరెమీ బెర్నియర్ చేసిన ఈ వ్యాఖ్యలపై నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. విదేశాల్లో ఉన్నప్పటికీ తమ దేశానికి చెందిన వారు కలిసినప్పుడు మాతృభాషలో మాట్లాడుకోవడం చాలా సహజమైన విషయమని, దీన్ని తప్పుబట్టాల్సిన అవసరం లేదని కొందరు నెటిజన్లు చైనా ఉద్యోగులకు మద్దతుగా నిలుస్తున్నారు. అయితే, మరికొందరు మాత్రం బెర్నియర్ వ్యాఖ్యలను సమర్థిస్తూ, మెటా లాంటి గ్లోబల్ కంపెనీలలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ దేశాల ఉద్యోగులందరికీ సమానమైన, కలుపుగోలుతనంతో కూడిన వాతావరణం ఉండాలని అభిప్రాయపడుతున్నారు

# పిడుగురాళ్లలో అత్యధికంగా 48 డిగ్రీల ఉష్ణోగ్రత

మొదటి పేజీ తరువాయి..

చింతలపూడిలో 46.94 డిగ్రీలు, పశ్చిమ గోదావరి జిల్లా గణపవరంలో 46.82 డిగ్రీలు, తూర్పు గోదావరి జిల్లా గోపాలపురంలో 46.78 డిగ్రీల టెంపరేచర్ నమోదైంది. ఈ తీవ్రమైన హీట్‌వేవ్ (వడగాల్పులు) పరిస్థితుల దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ప్రజలను అప్రమత్తం చేసింది. రాబోయే రోజుల్లో ఎండ తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నందున, అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం వేళల్లో బయటకు రావద్దని హెచ్చరించింది. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణులు, చిన్న పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉండేందుకు నిరంతరం మంచినీరు, ఓఆర్ఎస్ లేదా మజ్జిగ వంటి ద్రవపదార్థాలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# ఆ మూడు దేశాలకు వెళ్లొద్దు.. భారతీయులకు కేంద్రం హై అలర్ట్

మొదటి పేజీ తరువాయి..

అందుబాటులో లేదని నిపుణులు చెబుతున్నారు. ఈ వైరస్ అధిక మరణాల రేటుతో కూడిన ప్రమాదకర వ్యాధిగా గుర్తింపు పొందింది. కాంగో, ఉగాండాతో సరిహద్దులు పంచుకుంటున్న దక్షిణ సూడాన్‌కు కూడా వైరస్ వ్యాపించే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు.

**భారత్‌లో ఇప్పటివరకు కేసులు లేవు**

ప్రస్తుతం భారత్‌లో ఎలాంటి ఎబోలా కేసులు నమోదు కాలేదని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. అయినప్పటికీ విదేశీ ప్రయాణికుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఇప్పటికే ఆ దేశాల్లో ఉన్న భారతీయులు స్థానిక ఆరోగ్య అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని ప్రభుత్వం సూచించింది.

# తెలంగాణలో ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు.. రైతులకు భారీ మినహాయింపు!

మొదటి పేజీ తరువాయి..

అమర్చడం లేదని ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చింది. గత ప్రభుత్వ కాలంలో జరిగిన ఒప్పందాన్ని కొనసాగిస్తున్నప్పటికీ, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. అసెంబ్లీలో సుదీర్ఘ చర్చల అనంతరం ప్రజా ప్రయోజనాలను కాపాడటమే లక్ష్యంగా ఈ పథకం అమలుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వినియోగదారులకు పారదర్శకమైన విద్యుత్ బిల్లులు అందేలా చూడటమే ఈ స్మార్ట్ మీటర్ల ఏర్పాటు వెనుక ఉన్న ప్రధాన లక్ష్యం. అందరికీ నాణ్యమైన విద్యుత్ అందజేయడమే ప్రభుత్వ ధ్యేయం.

# ఏపీలో కొత్తగా 1,050 ఎలక్ట్రిక్ బస్సులు

మొదటి పేజీ తరువాయి..

కర్నూలు, కాకినాడ, రాజమహేంద్రవరం, కడప, అమరావతి, తిరుపతి, మరియు అనంతపురం వంటి నగరాల్లో స్థానిక, అంతర్-నగర సర్వీసుల కోసం ప్రవేశపెట్టనున్నారు. డీజిల్ బస్సుల స్థానంలో ఇవి రావడం వల్ల ఇంధన ఖర్చులు తగ్గడమే కాకుండా, పట్టణ ప్రాంతాల్లో శబ్ద, వాయు కాలుష్యం గణనీయంగా తగ్గుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

**12 డిపోల అనుసంధానం: మౌలిక వసతుల కల్పన చురుగ్గా..**

ఈ భారీ ఎలక్ట్రిక్ బస్సుల నెట్‌వర్క్‌ను విజయవంతంగా నిర్వహించడం కోసం ఏపీఎస్ఆర్టీసీ మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 12 ప్రధాన ఆర్టీసీ డిపోలతో ఈ బస్సులను అనుసంధానం చేయనున్నారు. ఈ డిపోలలో ఎలక్ట్రిక్ బస్సుల కోసం హై-స్పీడ్ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు పనులు ప్రస్తుతం చురుగ్గా సాగుతున్నాయి. బస్సులు డిపోకు వచ్చినప్పుడు తక్కువ సమయంలోనే పూర్తి స్థాయిలో ఛార్జింగ్ అయ్యేలా అత్యాధునిక పవర్ గ్రిడ్స్, ట్రాన్స్‌ఫార్మర్లను ఇక్కడ అమరుస్తున్నారు. ప్రయాణికులకు ఎలాంటి అంతరాయం లేని ప్రయాణ అనుభూతిని అందించడమే కాకుండా, రాబోయే రోజుల్లో ఏపీఎస్ఆర్టీసీని పూర్తిగా పర్యావరణహిత సంస్థగా మార్చడానికి ఈ 1,050 ఈ-బస్సుల ప్రాజెక్టు ఒక మైలురాయిగా నిలవనుంది.

# చిట్యాల మార్కెట్ యార్డులో.... తడిసిన ప్రతి గింజ కొనుగోలు చేయాలి : సిపిఐ

- రైతుల గోస పట్టని సీఎం రేవంత్ రెడ్డి
- రైతులకు ప్రకటనలకే పరిమితమైన వ్యవసాయ మంత్రి
- అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి.
- రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం
- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రకటనలకే పరిమితమా!
- రైతుల ఆదుకునేది ఎవరు.

**మహబూబ్ నగర్ 24 మే 2026 ( చట్టం న్యూస్) :** వనపర్తి జిల్లా కేంద్రంలోని చిట్యాల మార్కెట్ యార్డులో కురిసిన భారీ వర్షాలకు మార్కెట్ యార్డ్ లో చెరువును తలపిస్తున్న నీటి లో తడిసిన వరి ధాన్యాన్ని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పరిశీలించారు. ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వం తీరు చూస్తుంటే వట్టి నీటి మూటలేనని సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి రమేష్ మాట్లాడారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ లో తూకం చేసిన ధాన్యానికి లారీలతో తరలించుటలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని రైతుల గోస పట్టదాని పేరుకే రైతు ప్రభుత్వం అని బహిరంగ సమావేశాల్లో ప్రకటించడం తప్ప అమర చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి విఫలమయ్యారని తెలిపారు.

రైతులకు తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించాలని లేనిచో సిపిఐ పార్టీ తరపున పోరాట ఉదృతం చేస్తామని రైతుల పక్షాన పోరాడుతామని



ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో పాల్గొన్నారు రైతులు సిపిఐ పార్టీ నాయకులు తదితరులు

## ఎండ దెబ్బతో వ్యక్తి మృతి...

**కుటుంబంలో విషాదం.**

**మహబూబాబాద్ జిల్లా తొర్రూరు, మే 24 (చట్టం న్యూస్) :**

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలో తీవ్ర ఎండలు,వడగాలుల కారణంగా మరో విషాద ఘటన చోటుచేసుకుంది. పట్టణానికి చెందిన ఫైండ్ల నరసయ్య (43) ఎండ దెబ్బతో మృతి చెందడం స్థానికంగా కలకలం రేపింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..నరసయ్య పట్టణంలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సమీపంలో బట్టలు ఇస్త్రీ చేస్తూ జీవనం సాగించేవారు. ఆదివారం మధ్యాహ్న సమయంలో తీవ్ర ఎండలో పని చేస్తుండగా అకస్మాత్తుగా అస్వస్థతకు గురై కుప్పకూలిపోయారు.స్థానికులు వెంటనే స్పందించి ఆయనను చికిత్స నిమిత్తం ఖమ్మం ఆస్పత్రికి తరలించారు.అయితే మార్గమధ్యలోనే నరసయ్య మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారని, కుటుంబానికి ఆయనే ఆధారంగా ఉండటంతో వారి పరిస్థితి దయనీయంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల మండలంలో ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రోజువారీ కూలీలు, బహిరంగ ప్రదేశాల్లో పనిచేసే కార్మికులు వడగాలులతో తీవ్రంగా ప్రభావితమవుతున్నారు. ఈ ఘటనతో తొర్రూరు పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుని తక్షణ ఆర్థిక సహాయం అందించాలని కుటుంబ సభ్యులు, స్థానికులు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. అలాగే ప్రజలు అత్యవసరమైతే తప్ప మధ్యాహ్న సమయంలో బయటకు రావద్దని, తగిన



జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

## తండ్రి బాటలో తనయుడు

**'మహబూబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ'గా కొండేటి కళాధర్**

**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్/కేసముద్రం :** తండ్రి ఆశయ సాధనే లక్ష్యంగా,ఆయన వదిలివెళ్లిన రాజకీయ వారసత్వాన్ని అంది పుచ్చుకుంటూ అడుగులు వేస్తున్నారు ఆయన తనయుడు 40 సంవత్సరాలు కన్న తల్లి లాంటి పార్టీ కోసం ఎంతో కష్టపడిన వ్యక్తి కేసముద్రం మున్సిపాలిటీకి చెందిన కొండేటి కళ్యాణ్ కుమార్. అనారోగ్య కారణంగా తండ్రి మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేయగా.. అధికారంలోకి వచ్చిన కన్నతల్లి లాంటి పార్టీని చూడలేక పోయారు తండ్రి అడుగుజాడల్లో యువ నాయకుడికి ఇప్పుడు పదవి వరించింది.పార్టీ కోసం ఆయన చూపిస్తున్న చొరవ,నిరంతరం పార్టీ కోసం కష్టపడుతున్న తీరు గుర్తించి జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా నియమించింది.ఈ సందర్భంగా కళాధర్ మాట్లాడుతూ... మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా నాకు అవకాశం కల్పించిన మహబూబాద్ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్ కి,డిసిసి అధ్యక్షురాలు డాక్టర్ ఉమా మురళి నాయక్ కి,మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డికి, కేసముద్రం మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు కి,మున్సిపల్ చైర్మన్ బానోత్ సునీత వెంకన్న కి మహబూబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్ కి,యూత్ కాంగ్రెస్ స్టేట్ ప్రెసిడెంట్ జక్కిడి శివ చరణ్ రెడ్డికి, మహబూబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ భూక్య వెంకటేష్ నాయక్ కి,మహబూబాద్ జిల్లా అధికార ప్రతినిధి అంబటి మహేందర్ రెడ్డి,కౌన్సిలర్ తారల వీరేష్ యాదవ్,మండల అధ్యక్షుడు యూత్ కాంగ్రెస్ గొల్లపల్లి మహేంద్ర గౌడ్ కి, ప్రతి



ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.


## తడిసిన ప్రతి గింజ కొనుగోలు చేయాలి : బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు

- అకాల వర్షాలకు తడుస్తున్న ధాన్యం
- తూకం వేయపోమంటున్న అధికారులు
- తీవ్రంగా నష్టపోతున్న రైతులు
- ప్రస్తుతం అందుకు విరుద్ధంగా పరిస్థితులు
- రైతుల గోస పట్టాని సీఎం రేవంత్ రెడ్డి
- ప్రకటనలకే పరిమితమైన మంత్రుల మాటలు
- అన్నదాతల కన్నీరు మున్నీ రు




**మహబూబ్ నగర్ 24 మే 2026 ( చట్టం న్యూస్ ) :** వనపర్తి జిల్లా కొత్తకోట మండలం అమడబా కుల శివారులో తడిసిన ధాన్యాన్ని టిఆర్ఎస్ పార్టీ నాయకులు పరిశీలించారు. రైతు ఆరుగాల కష్టపడి పండించిన పంట వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థత ప్రభుత్వం అని రైతులకు గన్ని బ్యాగులు సరఫరా చేయలేని ప్రభుత్వమని రైతులు ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడానికి 15 రోజుల సమయం దగ్గరపడిన నేటికీ కూడా అకాల వర్షాలకు తడిసిన ధాన్యానికి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు దీక్కెవారు అని రైతుల గోస నాడు కెసిఆర్ ప్రభుత్వంలో లేదని రైతులు సభిక్షంగా ఉన్నారని నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతుల కష్టాలు చూడలేకపోతున్నామని వచ్చే ప్రభుత్వము టిఆర్ఎస్ ప్రభుత్వ నేనని రైతులు తడిసిన ప్రతి గింజలు కొనేదాకా పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు పొగాకు విశ్వేశ్వర్ మాజీ కౌన్సిలర్ చింతలపల్లి సంధ్యా రవీందర్ రెడ్డి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

## వడదెబ్బతో వృద్ధుడు మృతి.



**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్/కేసముద్రం :** భానుడి భగభగలకు కేసముద్రం మండలం బడి తండాలో మరో ప్రాణం గాల్లో కలిసింది.రోజురోజుకూ పెరుగుతున్న ఎండ తీవ్రతకు తాళలేక వడదెబ్బతో ఓ వృద్ధుడు మృతి చెందాడు. కేసముద్రం మండలం బడి తండా చెందిన అజ్మీర లచయ (80) గత రెండు రోజులుగా తీవ్రమైన వడదెబ్బకు గురయ్యాడు.ఎండల ప్రభావంతో ఒక్కసారిగా వాంతులు,విరోచనాలు ప్రారంభం కావడంతో ఆయన శరీరం పూర్తిగా క్షీణించింది. కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందించినప్పటికీ ఫలితం లేకపోయింది.పరిస్థితి విషమించడంతో ఆదివారం ఆయన కన్నుమూశారు. అజ్మీర లచయ భార్య లక్ష్మి ఇద్దరు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నారు.

## విశ్వకర్మ విద్యార్థులకు సన్మానం



**కొడిమ్యాల, మే 24(చట్టం) :** జిల్లా కేంద్రంలోని శ్రీ మద్విరాట్ విశ్వకర్మ సత్సంగము ఆధ్వర్యంలో జిల్లాకు చెందిన విశ్వకర్మ విద్యార్థులను ఆదివారం ఘనంగా సన్మానించారు. కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన ముమ్మాడి రాజసింహ బి.టెక్ విద్యార్థి ఇటీవల ఇస్రోలో సైంటిస్ట్/ఇంజినీర్ ఉద్యోగానికి ఎంపిక కాగా రాజసింహను ఘనంగా సన్మానించారు. అదే విధంగా పది, ఇంటర్ వార్షిక పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వంగళ భాస్కరాచారి, అయిల సత్యం(టీవీ సత్యం), సంకోజి వెంకటరమణ, వడ్మాపురం శ్రీనివాస్, కదార్ల సత్యనారాయణ, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కేతిరి ఉప్పలయ్య



**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్/కేసముద్రం :** తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన కేతిరి ఉప్పలయ్య, అదే విదంగా బేరువాడ గ్రామానికి చెందిన పేరం బక్కయ్యను జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూతాటి కుమార్ ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మా పై ఎంతో నమ్మకంతో ఈ పదవిని అప్పగించిన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూతాటి కుమార్ , జిల్లా అధ్యక్షుడు పేరం వీరస్వామి,జిల్లా ఇంచార్జీ కట్ల పాపయ్య, జిల్లా కార్యదర్శి పళ్ల కొండ రవీందర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాగ మల్లయ్య, జిల్లా యూత్ అధ్యక్షులు, బామన్ల పల్లి సర్పంచ్ కోట ఎల్లేష్, కట్ల పెద్ద రవీందర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘంలోని అందరినీ కలుపుకొని ఎటువంటి బేషజాలు లేకుండా సంఘం అభివృద్ధికి అన్నివిధాలుగా కృషి చేస్తామని ఈసందర్భంగా వారు తెలిపారు.

## అమెరికా-ఇరాన్ అణు డీల్ ఖరారు.. యురేనియం అప్పగించేందుకు ఇరాన్ గ్రీన్ సిగ్నల్!

మొదటి పేజీ తరువాయి..

మధ్య ప్రస్తుతం తీవ్రమైన చర్చలు జరుగుతున్నట్లు సమాచారం.

**ఇరాన్ అణు ఒప్పందంపై ప్రపంచ దేశాలలో మారుమోగుతున్న చర్చ!**

అమెరికా మరియు అంతర్జాతీయ నివేదికలు ఈ డీల్‌పై భారీగా వార్తలను ప్రసారం చేస్తున్నప్పటికీ, ఇరాన్ ప్రభుత్వం మాత్రం ఈ వ్యవహారంపై ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. యురేనియం తరలింపు మరియు ఆంక్షల ఎత్తివేతపై పూర్తిస్థాయి స్పష్టత వచ్చిన తర్వాతే ఇరాన్ తన అధికారిక స్పందనను తెలియజేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఒకవేళ ఈ డీల్ గనుక అధికారికంగా సఫలమైతే, మధ్యప్రాచ్యంలో శాంతిస్థాపనకు మరియు ప్రపంచ దేశాల ఆర్థిక భద్రతకు ఇదొక కీలక పరిణామం కానుంది.

## రొయ్యల ధరలు పడిపోవడంతో ఆక్వా రైతుల ఆవేదన

మొదటి పేజీ తరువాయి..

మారింది. మార్కెట్‌లో ధరలు లేక ఆక్వా రైతులు రోడ్లపై రొయ్యలను కుప్పలుగా పోసి నిరసన తెలుపుతున్నారు.

**ధరలు తగ్గడానికి ప్రధాన కారణాలు**

దళారులు, ఎగుమతిదారుల సిండికేట్ కారణంగానే రొయ్యల ధరలు కృత్రిమంగా తగ్గుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. మరోవైపు సాగుకు అవసరమైన ఫీడ్ ధరలు భారీగా పెరగడం రైతులకు అదనపు భారంగా మారింది. గిట్టుబాటు ధర లేకపోవడంతో వేల రూపాయల పెట్టుబడి పెట్టిన రైతులు నిరాశకు గురవుతున్నారు. ఉండి, పాలకొల్లు ప్రాంతాల్లో సాగుదారులు తమ వ్యధను తెలియజేస్తూ ప్రభుత్వం స్పందించాలని కోరుతున్నారు.

**ఆక్వా రంగంపై తీవ్ర ప్రభావం**

పెట్టుబడి ఖర్చులకు, అమ్మకానికి వచ్చే ధరకు పొంతన లేకపోవడంతో ఆక్వా సాగు లాభసాటిగా లేదు. చాలామంది రైతులు అప్పులు చేసి మరీ సాగు చేస్తున్నా, చివరకు భారీ నష్టాలను మూటగట్టుకుంటున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మద్దతు ధర కల్పించాలని, సిండికేట్ దోపిడీని అరికట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రైతుల కష్టాలను గమనించి అధికారులు తగిన చర్యలు తీసుకోకపోతే ఆక్వా రంగం మరింత సంక్షోభంలోకి వెళ్లే అవకాశం ఉంది.

# పంట అవశేషాల దహనంపై విస్తృత అవగాహన కల్పించాలి

- డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- సన్‌ఫ్లవర్ కొనుగోళ్లకు వెంటనే అవసరమైన ఏర్పాట్లు చేయాలి
- గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో ధాన్యం చెల్లింపులు
- మే చివరి నాటికి ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి
- మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి
- ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న డిప్యూటీ ముఖ్యమంత్రి



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 24 ,(చట్టం బ్యూరో)** : పంట అవశేషాల దహనంతో కలిగే నష్టాలపై గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలని డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు..

ధాన్యం కొనుగోళ్లపై ఖమ్మం కలెక్టరేట్ నుంచి డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, హైదరాబాద్ పౌర సరఫరాల సంస్థ కార్యాలయం నుంచి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి హాజరయ్యారు.

డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, యాసంగి-2026 ధాన్యం కొనుగోళ్లను అనేక సవాళ్ల మధ్య కూడా విజయవంతంగా నిర్వహిస్తున్న పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ ఏడాది భారీ స్థాయిలో వరి దిగుబడి వచ్చినా ఏ ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

ఇటీవల మంత్రివర్గం సన్‌ఫ్లవర్ పంట కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు వెంటనే చేయాలని ఆదేశించారు.

రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

ప్రజా ప్రభుత్వ పాలనలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో చెల్లింపులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో భాగంగా పంట అవశేషాలను పొలాల్లో కాల్చకుండా రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. పంట అవశేషాల దహనం వల్ల వాయు కాలుష్యం పెరగడంతో పాటు అగ్ని ప్రమాదాలు సంభవించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.

ప్రతి గ్రామంలో టామ్‌టామ్ ద్వారా రాబోయే 15 నుంచి 30 రోజుల పాటు విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. అవగాహన కార్యక్రమాల అనంతరం కూడా పంట అవశేషాలను కాల్చితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేయాలని సూచించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఈ నెల చివరి నాటికి ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానికంగా ఉండే హమాలీలు, రవాణా సమస్యల పరిష్కారానికి మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, మంత్రివర్గం సన్‌ఫ్లవర్ కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని అన్నారు. చివరి గింజ వరకు పంట కొనుగోలు జరిగేలా చూడాలని, వరి కొయ్యలను కాల్చకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**మహిళా వారోత్సవాలు ప్రణాళిక ప్రకారం నిర్వహించాలి**

ప్రజా ప్రభుత్వం ఆదేశాల మేరకు అన్ని జిల్లాల్లో మహిళా వారోత్సవాలు ప్రణాళిక ప్రకారం నిర్వహించాలని మంత్రి సీతక్క ఆదేశించారు. అన్ని జిల్లాల్లో వేడుకలు రోజు వారీగా ఘనంగా నిర్వహించాలని సూచించారు.

**ఘనంగా నిర్వహించాలి**

ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 25 నుంచి 30వ తేదీ వరకు మహిళా వారోత్సవాలు ప్రణాళిక ప్రకారం ఘనంగా నిర్వహించాలని మహిళా వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

మహిళా, శిశు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి, మెప్మా శాఖల అధికారులు సమన్వయంతో షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

ధాన్యం కొనుగోళ్లలో మరింత వేగం పెంచాలని, వాహనాలను సరిపడా సమకూర్చాలని, హమాలీల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు.

సమావేశంలో సిరిసిల్ల ఆర్డీఓ రాజేందర్ రెడ్డి, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సీపీఓ శ్రీనివాసాచారి, డీటీఓ లక్ష్మణ్ కుమార్, డీసీఎస్ఓ బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, డీఏఓ అఫ్జల్ బేగం, డీసీఓ రామకృష్ణ, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, మార్కెటింగ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లోడింగ్, అన్ లోడింగ్ వేగంగా పూర్తి చేయాలి

- ధాన్యానికి అనుగుణంగా వాహనాలను సమకూర్చాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ధాన్యం కొనుగోళ్లు, తరలింపు, జన గణన ప్రక్రియపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 24 ,(చట్టం బ్యూరో)** : జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ, వాహనాల్లో లోడింగ్, రైస్ మిల్లులు, గోదాముల్లో అన్ లోడింగ్ వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లు, తూకం వేసిన బస్తాల తరలింపు, వాహనాలు, హమాలీల సంఖ్య పెంచడం, మిల్లుల్లో ధాన్యం అన్ లోడింగ్, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేయడంపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణా భివృద్ధి శాఖ, మెప్మా, రవాణా శాఖ .. అలాగే జన గణనపై సీపీఓ శ్రీనివాసాచారి, ఛార్జ్ అధికారులు తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. మండలాల వారీగా మొత్తం వచ్చిన ధాన్యం ఎంత? ఇప్పటి దాకా కొనుగోలు చేసింది ఎంత? అని అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్లు అందుబాటులో ఉండి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిలువలు తనిఖీ చేయాలని సూచించారు. తుది దశలో ఉన్న కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు వేగంగా పూర్తి చేయాలని, అక్కడి వాహనాలు, హమాలీలను మరో కొనుగోలు కేంద్రాలకు తరలించాలని సూచించారు. అన్ని రైస్ మిల్లుల్లో అన్ లోడింగ్ పరిశీలిస్తూ.. పూర్తి అయిన వాహనాలను కొనుగోలు కేంద్రాలకు పంపించాలని అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో సిద్ధంగా ఉన్న ధాన్యం బస్తాల తరలింపునకు ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాలు సమకూర్చేలా చూడాలని జిల్లా రవాణా శాఖ అధికారిని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం లోడింగ్, అపరెల్ పార్క్, గోదాములు, రైస్ మిల్లుల్లో అన్ లోడింగ్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, హమాలీల సంఖ్య పెంచాలని సూచించారు.

**జన గణన పకడ్బందీగా చేయాలి**

జిల్లాలో జన గణన పకడ్బందీగా వేగంగా చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మండలాల వారీగా పురోగతి పై ఆరా తీశారు. ఛార్జ్ అధికారులు తమ పరిధిలోని సూపర్ వైజర్లు, ఎన్యూమ రేటర్లతో సమావేశం నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయిలోకి వెళ్లి పరిశీలించి.. వివరాలను గడువులోగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.



## బ్లూ బెల్స్ పాఠశాలలో ఘనంగా వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం ;




**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 24 ,(చట్టం బ్యూరో)** : స్థానిక హనుమాన్ నగర్‌లోని బ్లూ బెల్స్ పాఠశాలలో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం నేడు ఘనంగా జరిగింది. గత నెల 27వ తేదీన ప్రారంభమైన ఈ శిబిరంలో కరాటే, అబాకస్, హ్యాండ్‌రైటింగ్, డాన్స్, ట్రెడిషనల్ గేమ్స్, రోబోటిక్స్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, చెస్ వంటి పలు విద్యా మరియు వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 70 మంది విద్యార్థులు పాల్గొని వివిధ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకున్నారు. ప్రత్యేకంగా పదో తరగతి విద్యార్థులకు గణితము, భౌతిక శాస్త్రం మరియు రసాయన శాస్త్రాలలో ఫండమెంటల్స్‌పై ప్రత్యేక శిక్షణ అందించారు. వేసవి శిక్షణతో పాటు ఆటపాటల ద్వారా విద్యార్థులు సులభంగా విషయాలను అర్థం చేసుకొని తమ ప్రాథమిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకున్నారు. శిబిరం ముగింపు సందర్భంగా బ్లూ బెల్స్ పాఠశాల కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపల్ శ్రీమతి జంగ సునీత మనోహర్ రెడ్డి వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ముఖ్యంగా రోబోటిక్స్ ఎగ్జిబిషన్ అందరినీ ఆకట్టుకోగా, విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. ఈ సందర్భంగా జంగ సునీత మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, "వేసవి శిబిరాల ద్వారా పిల్లలు మొబైల్, టీవీలకు పరిమితం కాకుండా తమ సమయాన్ని సృజనాత్మకంగా వినియోగించుకొని మేధాశక్తిని పెంపొందించుకుంటారు. విద్యతో పాటు వినోదాత్మక కార్యక్రమాలు విద్యార్థుల్లో ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం మరియు నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగడానికి ఇవి ఎంతో దోహదపడతాయి" అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భీమిరెడ్డి సురేందర్ రెడ్డి హాజరై విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## నూతన ఎమ్మార్వోను కలిసిన రిటైర్డ్ ఉద్యోగులు



**బోయిన్ పల్లి మండలం / మే 24 ,(చట్టం బ్యూరో )** : బోయిన్ పల్లి మండల నూతన ఎమ్మార్వో గా బాధ్యతలు చేపట్టిన చిందం శ్రీనివాస్ ను మండల ప్రభుత్వ పింఛన్దారుల సంఘం గౌరవ అధ్యక్షులు పి రామరాజు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మర్యాదపూర్వకంగా కలిసి వివిధ అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు డి శ్రీహరి ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విష్ణుపురి ఎంక్లేవ్‌లో ప్రజా సమస్యలపై స్పందించిన తుంగతుర్తి రవి...

**మేడిపల్లి,24 మే (చట్టం)** : బోడుప్పల్ సర్కిల్‌లోని మేడిపల్లి డివిజన్ పరిధిలో ఉన్న విమ్మపురి ఎన్‌క్లేవ్‌లో ఆదివారం పీసీసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి పర్యటించారు. కాలనీలో నెలకొన్న సమస్యలను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పరదా ముంపు, డ్రైనేజీ, రోడ్లు తదితర సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకునేలా చూస్తామని తుంగతుర్తి రవి హామీ ఇచ్చారు. అలాగే కాలనీవాసుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజలకు అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## కరాటేతో ఆత్మ స్థైర్యం పెరుగుతుంది...

- దళిత రత్న అవార్డు గ్రహీత కాశమొల్ల కృష్ణ
- నార్త్ ఇండియా కరాటే ఛాంపియన్షిప్ లో బంగారు పథకాల పంట పండించిన తెలంగాణ విద్యార్థులు...



**హైద్రాబాద్ మే 25(చట్టం)** : నార్త్ ఇండియా కరాటే ఛాంపియన్షిప్ సోటోకాన్ కరాటే స్పోర్ట్స్ అసోషియేషన్ 5వ నేషనల్ శాంపియన్ షిప్ పోటీలు పంజాబ్ లోని బాంగా ఎస్ ఎన్ కళాశాలలో ఈ నెల 16,17న ఘనంగా జరిగాయి. ఈ పోటీలలో తెలంగాణ రాష్ట్రం హైద్రాబాద్ కు కల్యాణ్ మిక్స్ డ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమి విద్యార్థులు పాల్గొని 7 స్వర్ణ పథకాలు,

7 వెండి పథకాలు సాధించి తెలంగాణ కీర్తి పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం నిర్వహించిన అభినందన సభ కార్యక్రమంలో అకాడమీ చైర్మన్ కళ్యాణ్ గౌడ్ తో కలిసి ప్రముఖ సంఘ సేవకులు, దళిత రత్న అవార్డు గ్రహీత కాశమొల్ల కృష్ణ,శ్రీనివాస్ ల చేతులమీదుగా బంగారు,వెండి పథకాలు సాదించిన విద్యార్థులు శ్రేయ, వినయ్ యాదవ్, శ్లోక,సుదీక్ష,దేవాన్ష్ గౌడ్,బాంధవి, యశ్వంత్,నరోత్తం, హంన్సిలకు పథకాలతో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు.కరాటే ఆత్మరక్షణకు ఎంతో అవసరమని, విద్యార్థి దశ నుండి చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి చూపించాలని పేర్కొన్నారు ఈ సందర్భంగా బంగారు,వెండి పథకాలు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం




**బోయిన్ పల్లి మండలం / మే 24 ,(చట్టం బ్యూరో)** : బోయిన్ పల్లి మండల కేంద్రం లో 25 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు మండల కేంద్రంలోని ఓ ప్రవైట్ ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ అలనాటి తీపి గుర్తులు నెమరు వేసుకున్నట్లు పేర్కొన్నారు. పూర్వ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## విలాసాగర్‌లో మట్టి అక్రమ రవాణా

- సెలవు రోజు కూడా ఇష్టారాజ్యంగా అక్రమ రవాణా చేస్తున్న మట్టి మాఫియా
- పట్టించుకోకుండా చోద్యం చూస్తున్న అధికారులు




**బోయిన్ పల్లి మండలం / మే 24 ,(చట్టం బ్యూరో)** : బోయిన్ పల్లి మండలంలోని విలాసాగర్ గ్రామంలో సెలవు రోజు కూడా ఇష్టారాజ్యంగా బట్టి అక్రమ రవాణా చేస్తూ రాజ్యాంగ వ్యవహరిస్తున్నారు తక్షణమే మట్టి అక్రమ రవాణా చేస్తున్న మట్టి మాఫియా పై చర్యలు తీసుకోవాలని పలువురు అధికారులను కోరిన పట్టించుకోకుండా ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపించారు. తక్షణమే మట్టి మాఫియా పై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## అత్యవసర సమయంలో రక్తదానం చేసి ఆదుకున్న ఎస్ ఆర్ ఆర్ విద్యార్థి




**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 24,( చట్టం బ్యూరో)** : శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల స్వయం ప్రతిపత్తి కరీంనగర్ శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల స్వయం ప్రతిపత్తి కరీంనగర్ లో బి ఎ మొదటి సంవత్సరం చదువుతున్న కే. స్నేహిత్ అనే విద్యార్థి కరీంనగర్ పట్టణంలో ఒక రోగి ఆపరేషన్ కు అత్యవసరంగా రక్తం అవసరమైతే రక్తదానం చేసి ఆదుకున్నాడు. కళాశాల ప్రిన్సిపాల్ కలువకుంట రామకృష్ణ, తెలంగాణ రాష్ట్ర కళాశాల విద్యాశాఖ సంయుక్త కార్యాచరణ సమితి అధ్యక్షులు డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి,స్టాఫ్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి చీూ౹ూ రాజేందర్, ఎలిజబెత్ రాణి, తిరుపతి, అర్జున్, వెంకటేశ్వర్లు,కళాశాల అధ్యాపకులు కరుణాకర్, , చీూ విద్యార్థి సాయి చరణ్, కళాశాల అధ్యాపకులు విద్యార్థిని అభినందించారు.

## రోడ్డు మరమ్మతులు వెంటనే చేపట్టాలి



**రాయికల్ మే 24 చట్టం :** రాయికల్ మున్సిపల్ పరిధిలోని ఇటిక్యాల ఎక్స్ రోడ్ దగ్గర ప్రధాన రహదారి వెంబడి ఫైబర్ కేబుల్ లైన్ కోసం తవ్వకాలు చేపట్టారు. రోడ్డు ఫైబర్ కేబుల్ కోసం తవ్వి మామా అనిపించారు. ఆదివారం ఉదయం పూట ఆటో అందులో దిగబడి ప్రయాణికులకు అంతరాయం ఏర్పడింది. ఈ పనులు చేసిన సంబంధిత డిపార్ట్మెంట్ వారు వెంటనే రోడ్డు మరమ్మతులను పూర్తి చేయాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## సెలవు దినం రోజున కూడా యదేచ్ఛంగా మట్టి తవ్వకాలు ;






**బోయిన్ పల్లి మండలం /మే 24 ,(చట్టం బ్యూరో) :** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం విలాసాగర్ చెరువులో మరి ఆదివారం ప్రభుత్వ సెలవు దినం అయినప్పటికీ కూడా మట్టి మాఫీయ ఆగడాలు పెట్రేగిపోతున్నాయి. బోయిన్పల్లి మండలంలో కొంతమంది అధికారులు అండదండలతో ఇష్టానుసారంగా మట్టిని తరలించకపోతే కాంట్రాక్టర్లు పెద్ద ఎత్తున సొమ్ము చేసుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 8 గంటల నుంచి, సాయంత్రం 6:00 వరకు నడిచే విధంగా నిబంధనలు కట్టిన తరం చేసి అడ్డుకట్ట వేయాలని ఈ సందర్భంగా మట్టిని కాపాడాలని రైతాంగం పక్షాన మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## అక్రమ మట్టి మాఫియాపై చర్యలు తీసుకోవాలి

- అధికార పార్టీ అండదండలతో ఇష్టారాజ్యంగా చెల రేగుతున్న మట్టి మాఫియా
- ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర నాయకులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 24 ,(చట్టం బ్యూరో) :** ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా మట్టి మాఫియా ఇష్టారాజ్యంగా నిబంధనలకు విరుద్ధంగా చెరువులలో మట్టిని తరలిస్తూ అధికార పార్టీ అండదండలతో చెలరేగుతున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర నాయకులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పరిమితికి మించి అర్ధరాత్రి కూడా లారీలలో వందలాది ట్రిప్పుల మట్టిని అక్రమంగా తరలిస్తున్న అధికారులు పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని వారిని తక్షణమే సస్పెండ్ చేయాలని కోరారు. మట్టి మాఫియా కు సహకరిస్తున్న ప్రతి ఒక్కరిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మట్టి మాఫియా చేస్తున్నా అరాచకాల వల్ల గ్రామాలలో పర్యావరణ పరిరక్షణ దెబ్బతింటుందని తక్షణమే అడ్డుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ, రాకేష్, సత్తయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో ఉన్న నామాపూర్ బస్టాండ్



**పెగడపల్లి, మే 24 (చట్టం న్యూస్ ):** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల పరిధిలో నామాపూర్ బస్టాండుల శిథిలావస్థలో ఉంది వేలమంది రోజు ప్రయాణిస్తూ ఉంటారు బస్టాండ్ లేక ప్రజలు ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు దీనిపై అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి నూతన బస్టాండు నిర్మించాలి ప్రయాణికులు కోరుకుంటున్నారు.

# చాట్GPT చూసి బాంబుల తయారీ!

ఢిల్లీలో కలకలం రేపిన కారు బాంబు పేలుడు కేసు దర్యాప్తులో జాతీయ దర్యాప్తు సంస్థ అత్యంత దిగ్భ్రాంతికరమైన విషయాలను వెలుగులోకి తెచ్చింది. ఈ కేసుకు సంబంధించి కోర్టులో దాఖలు చేసిన దాదాపు 7500 పేజీల భారీ ఛార్జ్‌షీట్‌లో ఉగ్రవాదులు డిజిటల్ విప్లవాన్ని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికతను ఎంత ప్రమాదకరంగా వాడుకున్నారో వివరించింది. అల్ ఫలాహ్ యూనివర్సిటీలో చదువుతున్న కీలక నిందితుడు జాసిర్ బిలాల్ వానీకి మిగతా ముఠా సభ్యులు పొటాషియం నైట్రేట్, షుగర్ పౌడర్ వంటి ఐఈడీ తయారీ సామగ్రిని సరఫరా చేశారు. అయితే, వీటిని పేలుడు పదార్థాలుగా ఎలా మార్చాలనే సాంకేతిక ప్రక్రియ కోసం నిందితుడు ఏకంగా యూట్యూబ్ వీడియోలను, చాట్‌జీపీటీ వంటి ఆధునిక ఏఐ టూల్స్‌ను ఉపయోగించి రాకెట్



ఐఈడీలను తయారు చేయడం ఇప్పుడు భద్రతా సంస్థలను సైతం విస్మయానికి గురిచేస్తోంది.
అడవుల్లో ట్రయల్స్.. ఉగ్రవాదంలో సరికొత్త డిజిటల్ ముప్పు!
సాంకేతికత సాయంతో బాంబులను సిద్ధం చేసిన నిందితుడు జాసిర్, వాటి సామర్థ్యాన్ని పరీక్షించేందుకు జమ్మూ కాశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లా ఖాజీగుండ్ అటవీ ప్రాంతాన్ని వేదికగా చేసుకున్నాడు. అక్కడ రహస్యంగా ఈ రాకెట్ ఐఈడీలను టెస్ట్ చేసి, ఆ తర్వాతే ఢిల్లీలో విధ్వంసానికి ప్లాన్ చేసినట్లు ఎన్ఐఏ దర్యాప్తులో తేలింది. ఇంటర్నెట్‌లో సులభంగా దొరుకుతున్న సమాచారం, ఏఐ చాట్‌బాట్‌ల నియంత్రణల్లో ఉన్న లోపాలను ఉగ్రవాదులు తమకు అనుకూలంగా మార్చుకుంటున్న తీరు ఈ ఘటనతో మరోసారి రుజువైంది. కేవలం ఒక క్లిక్‌తో లభిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం ఉగ్రవాద నెట్‌వర్క్‌లకు ఎలా ఆయుధంగా మారుతుందో చాటిచెబుతున్న ఈ కేసు, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లపై నిఘా మరియు నియంత్రణలను మరింత కఠినతరం చేయాల్సిన అవసరాన్ని స్పష్టం చేస్తోంది.

# మరోసారి విజయ్ ప్రభుత్వం పై స్టాలిన్ కౌంటర్

తమిళనాడు రాజకీయాల్లో సరికొత్త సమీకరణాలు హీట్ పుట్టిస్తున్నాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. అయితే, ఈ కొత్త ప్రభుత్వం ఐదేళ్ల పూర్తి కాలం మనుగడ సాగించడం అసాధ్యమని డీఎంకే (ఐవీఖ) అధినేత ఎం.కె. స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత విజయ్ ప్రభుత్వం తమ పార్టీ దయ మరియు సహకారంపైనే నడుస్తోందని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును ఒక రాజకీయ మార్పుగా భావించలేమని, ఇది కేవలం ఒక నటుడిపై ఉన్న తాత్కాలిక క్రేజ్ వల్ల వచ్చిన "సినిమా సునామీ" మాత్రమేనని కొట్టిపారేశారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు తమిళనాడు రాజకీయ వర్గాల్లో పెద్ద దుమారాన్నే రేపుతున్నాయి.

సినిమా సునామీ తాత్కాలికమే.. ప్రజలు మళ్లీ డీఎంకే వైపే!

స్టాలిన్ తన ప్రసంగంలో విజయ్ ప్రభుత్వ భవిష్యత్తుపై తీవ్రమైన విమర్శలు గుప్పించారు. సినిమా గ్లామర్‌తో వచ్చే ఉత్సాహం ఎంతో కాలం నిలవదని, కొద్దిరోజులకే ప్రజల్లో ఆ ఆసక్తి తగ్గిపోతుందని ఆయన విశ్లేషించారు. పరిపాలనలో లోపాలు బయటపడినప్పుడు, అనుభవం ఉన్న నాయకత్వం విలువ ప్రజలకు తెలుస్తుందని పేర్కొన్నారు. "కొన్నాళ్ల తర్వాత తల్లి కోసం బిడ్డ వెతికినట్లుగా, సుపరిపాలన కోసం తమిళ ప్రజలు మళ్లీ డీఎంకే కోసమే వెతుకులాడతారు" అంటూ స్టాలిన్ ధీమా





వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో టీవీకే ప్రభుత్వం ప్రజాదరణను కాపాడుకోవడం అంత సులువు కాదని, డీఎంకే క్షేత్రస్థాయిలో మరింత బలంగా పుంజుకుంటుందని ఆయన కార్యకర్తల్లో జోష్ నింపారు.

## హైయెస్ట్ ప్రాఫిటబుల్ కంపెనీగా LIC !!




భారత ఆర్థిక మార్కెట్లో ప్రభుత్వ రంగ బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సరికొత్త చరిత్ర సృష్టించింది. 2026 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో దేశంలోనే అత్యధిక నికర లాభాన్ని ఆర్జించిన నంబర్ వన్ సంస్థగా ఎల్ఐసీ నిలిచింది. గత ఆర్థిక సంవత్సరం నాలుగో క్వార్టర్‌తో పోలిస్తే ఈసారి ఏకంగా 23 శాతం వృద్ధిని కనబరుస్తూ, రూ. 23,420 కోట్ల భారీ నికర లాభాన్ని నమోదు చేసింది. ఎల్ఐసీ తర్వాతి స్థానాల్లో దేశంలోనే అతిపెద్ద బ్యాంకులు అయిన ఎస్‌బీఐ రూ. 19,648 కోట్లతో, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రూ. 19,221 కోట్ల నికర లాభాలతో నిలిచాయి. బ్యాంకింగ్ రంగానికి గట్టి పోటీ ఇస్తూ బీమా రంగ సంస్థ క్వార్టర్ లాభాల్లో టాప్‌లోకి రావడం మార్కెట్ వర్గాలను సైతం ఆశ్చర్యపరిచింది.

క్వార్టర్‌లో టాప్

ఒక్క క్వార్టర్ నికర లాభాల పరంగా ఎల్ఐసీ అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నప్పటికీ, పూర్తి సంవత్సర లాభాలను పరిశీలిస్తే మాత్రం బ్యాంకింగ్ దిగ్గజాల కంటే వెనుకబడే ఉంది. యాన్యువల్ ప్రాఫిట్స్ విషయానికి వస్తే.. ప్రైవేట్ రంగ బ్యాంకింగ్ లీడర్ హెచ్‌డీఎఫ్‌సీ రూ. 80,032 కోట్ల రికార్డు లాభాలతో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. ఆ తర్వాత ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బీఐ రూ. 74,670 కోట్ల వార్షిక లాభాన్ని మూటగట్టుకుంది. అయితే ఎల్ఐసీ పూర్తి సంవత్సర లాభం మాత్రం రూ. 57,419 కోట్లకు పరిమితమైంది. చివరి క్వార్టర్‌లో ఎల్ఐసీ ఊహించని స్థాయిలో పుంజుకున్నప్పటికీ, ఏడాది మొత్తం స్థిరమైన లాభాలను ఆర్జించడంలో ఎస్‌బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులు తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకున్నాయని ఆర్థిక విశ్లేషకులు చెప్తున్నారు.

## వచ్చే వారం స్టాక్ మార్కెట్లకు 3 రోజులు సెలవులు




భారతీయ స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లకు మరియు ట్రేడర్లకు గమనింపు. వచ్చే వారం (మే 25 నుండి మే 31 మధ్య) షేర్ మార్కెట్లు కేవలం నాలుగు రోజులు మాత్రమే పనిచేయనున్నాయి. మే 28వ తేదీన (గురువారం) బక్రీద్ పండుగ సందర్భంగా జాతీయ స్టాక్ ఎక్స్చేంజ్ , బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ లకు అధికారిక సెలవు ప్రకటించారు. దీనికి తోడు మే 30, 31 తేదీల్లో శని, ఆదివారాల వారాంతపు సెలవులు రావడంతో మొత్తం మూడు రోజుల పాటు ట్రేడింగ్ ప్రక్రియ పూర్తిగా నిలిచిపోనుంది.

ఈ మూడు రోజుల విరామ సమయంలో ఈక్విటీ మార్కెట్లతో పాటు డెరివేటివ్స్, కరెన్సీ, మరియు కమోడిటీ సెగ్మెంట్లలో కూడా ఎలాంటి లావాదేవీలు జరగవు. సాధారణంగా గురువారం జరిగే వీక్లీ డెరివేటివ్ కాంట్రాక్టుల ముగింపు ఈ సెలవు కారణంగా ఒక రోజు ముందే.. అంటే మే 27వ తేదీ బుధవారమే జరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. ట్రేడర్లు ఈ మార్పులను గమనించి తమ వ్యూహాలను సిద్ధం చేసుకోవాల్సి ఉంటుంది.

కేవలం 4 రోజులే ట్రేడింగ్!

ఇక మార్కెట్ గత వారం పనితీరును పరిశీలిస్తే, దేశీయ సూచీలు లాభాల బాటలో పయనించాయి. గత వారాంతపు ముగింపు సమయానికి నిఫ్టీ 50 సూచీ 1.50 శాతం వృద్ధితో 23,719 పాయింట్ల వద్ద స్థిరపడగా, సెన్సెక్స్ 1.55 శాతం లాభపడి 75,415 పాయింట్ల వద్ద ముగిసింది. వచ్చే వారం తక్కువ ట్రేడింగ్ రోజులు ఉన్న నేపథ్యంలో మార్కెట్ ఒడిదుడుకులకు లోనయ్యే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం




**రాయికల్ మే 24 చట్టం :** పట్టణం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురలో 2005-06 పదవతరగతి బ్యాచ్ విద్యార్థులు రెండు దశాబ్దాల కాలం తర్వాత ఆదివారం రాయికల్ పట్టణంలోని శివాజీ రెడ్డి గార్డెన్స్ లో కలుసుకున్నారు. తమ పాఠశాల జ్ఞాపకాలను పంచుకున్నారు. ఆనాడు తమకు వివిధ సబ్జెక్టులను బోధించిన ఉపాధ్యాయులు టి. అనంత గిరిధర్, గాజెంగి వెంకటయ్య, పొన్నం రమేష్, కామని లక్ష్మయ్య, చెరుకు మహేశ్వర శర్మ, కన్నవేని మల్లారెడ్డి, లక్కాడి రాజారెడ్డి, రంగోజి శ్రీనివాస్, జగదీశ్వర్, ఉమా రాణి లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా 2005-06 బ్యాచ్ విద్యార్థులు చేసిన సామాజిక సేవా కార్యక్రమాలు తెలిపారు. ఇరవైసంవత్సరాల తర్వాత మళ్లీ కలుసుకునే అవకాశం వచ్చిందని ఆనందించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ సమాజంలో గౌరవప్రదమైన జీవితం గడిపే స్థాయికి విద్యార్థులు ఎదగడం గర్వకారణంమని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బొల్లె రమేష్, అబ్దుల్ వాజిద్, అందె శంకర్, ఆకు రాజేందర్, వంగల ప్రవీణ్, జె.బాపురావు, మ్యకల తిరుపతి, సాదిక్, కళ్యాణ్, రామెల్లి సురేష్, ముజాహిద్ ముజ్జు, చెలిమెల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లికి బోనాలు




**రాయికల్ మే 24 చట్టం :** రాయికల్ పట్టణంలోని కేశవ నగర్ లో విశ్వబ్రాహ్మణ మనుమయ భక్త బృందం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లికి ఆదివారం బోనాలు ఘనంగా సమర్పించారు. ఈ సందర్భంగా ఇంటింటికి బోనం తీస్తూ డప్పు చప్పుల్లు మరియు పోతరాజుల నడుమ భక్తి శ్రద్ధలతో ఊరేగింపుగా వెళ్లి పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. రాయికల్ లో ప్రథమ పోచమ్మ తల్లికి గత సంవత్సరం విగ్రహ ప్రతిష్ట ఏర్పాటు చేసిన సందర్భంగా 11 నెలలలో మారుబోనం తీయడానికి విశ్వబ్రాహ్మణ కులస్తులు అందరూ కలిసి ఐకమత్యంతో ఆదివారం అమ్మవారికి బోనాలు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో గట్టుపల్లి నరహరి, గట్టుపల్లి శ్రీనివాస్, గట్టుపల్లి నర్సయ్య, పెడివెల్లి నడిపి నర్సయ్య,ఇమ్మడి విజయ్ కుమార్, పెడివెల్లి అభినవ్, గట్టుపల్లి రవి కిరణ్, గట్టుపల్లి నవీన్ లతోపాటు భక్తులు మాతలు తదితరులు పాల్గొన్నారు.



## చట్టం సాహితీ లోకం

95814 19999

### ఏమిటో తెలియని ఆవేదన



చదువు సంస్కారం కలిగినవారే
సమాజాన ఎంతో ఉన్నతంగా బ్రతుకుతున్నారే
శరీరం బుద్బుదమని తెలిసినా
ఈర్ష్య అసూయ కలిగి స్వార్థం కొరకు
స్వప్రయోజనం కొరకు ఇతరులను అవహేళనగా
చూడటం చూసి
హృదయంలో ఏదో తెలియని ఆవేదన
ఆపదలో వచ్చిన వారిని
ఆకలితో వచ్చిన అన్నార్తులను చీదరించుకుంటు
కుల మత భేదాలు చూపుతు
అందం శాశ్వతం కాదని తెలిసినా
అందవిహీనులను చూసి అవహేళన చేస్తు
తమ రూపం శాశ్వతమని భావించి
మనుషులు ఎందుకిలా ప్రవర్తిస్తున్నారని
హృదయంలో తెలియని ఆవేదన
పేదరికంతో పుట్టిన వారిని చూసి
ధనం ఉంటే ఏదైనా చేయవచ్చునని
అనరాని మాటలు అంటు
పసిపిల్లలు పరమాత్మ స్వరూపాలని తెలిపినా
వారితో వెట్టి చాకిరి చేయిస్తు
బయటికి పెద్ద మనుషులుగా చలామణి అవుతున్న
వారిని చూసి
ఆ పిల్లల మనో వేదనను చూసి ఏదో
తెలియని ఆవేదన
పిల్లల పోషణార్థం మానాన్ని కూడా అమ్ముకుని బ్రతుకుతున్న
స్త్రీల జీవితాన్ని చూసి
మనసులో కలిగిన బాధ
పరమాత్ముని సృష్టిలో అందరూ సమానమే అయినా
ఎందుకీ వ్యత్యాసం అని అడిగిన పదేళ్ల మనవడి
ప్రశ్నని విని
డెబ్బై సంవత్సరాల నా హృదయ ఆవేదన
ఏమని చెప్పేది
దీనికి కారణం ఎవరిని అడిగేది?

కవి మిత్ర, సాహిత్య రత్న
ఆచార్య అయ్యలసోమయాజుల ప్రసాద్ (పుష్యమి)
సెయింట్ లూయిస్
అమెరికా

## చట్టం సాహితీ లోకం

95814 19999

### అపురూపమైన..అపూర్వ మైన..యాత్రకు శ్రీకారం



చుట్టి..మహత్తరమైన మైసూరు ప్యాలెస్ అందాలను తనవితీరా వీక్షించి.. మరచిపోని మరువలేని మధు రానుభూతులను.. మనసులలో నిక్షిప్తం చేసుకొని..అన్వేషుడి" మార్గదర్శకం లో.. కేరళా అందాలను ఎంతో చక్కగా ఆస్వాదిస్తూ..మండతున్నా వేసవిలో సైతం..చక్కని..చిక్కని..ప్రకృతి వనములో..కొంతమంది కుటుంబ సభ్యులతో..మరికొందరు..ఆత్మీయ మిత్ర బృందం తో..వినసొంపు అయినా ఆత్మీయుల మధ్య..గడుస్తున్న కాలం విలువ కూడా తెలియకుండా..వీనుల విందుగా గడుపుతున్నారు.. మనసారగ మరచిపోని.. మరువలేని.. మధురమైన.. జ్ఞాపకాలను.. మది గది తలపులలో..నిక్షిప్తం చేసుకొని..మహత్తర టూర్ కు శ్రీకరం చుట్టి..ఎంతో మమకారం తో..యాత్రను చేస్తూ..మేమూ కూడా భాగస్వాములం కాలేకపోయాం..అన్న దిగులు మాకు కలిగిస్తూ...మకుటం లేని మహారాజు లాంటి త్రివేణి సంగమం చేరుకొని..ఆ నది మాతల్లి ఒడిలో మునిగి..చక్కని అనుభూతుల ను..మూట గట్టుకొని..దిగ్విజయంగా యాత్రను పూర్తి చేసుకొని..సునీలుడీ సూచనలు..లక్ష్మణ్ విలక్షణం అయిన సలహాలు..మాటల తూటాలు పేల్చే బీఎస్ కుమారు..ఏమి మాట్లాడని పీఏసెస్ రావు..మార్గదర్శి గా విలువైన సూచనలు చేసే మన గురువు అన్వేష్ గారు..వీరి అందరి సహకారం తో పవిత్ర మైనా టూరు పూర్తి చేసుకొని విచ్చేయుసున్న శ్రీనివాసా చారి గారికి టీజీఎస్ ఆర్టీసీ టీమ్ మహాత్మా గాంధీ బస్ స్టేషన్ కు అభినందనలు తెలుపుతూ..శు భాకాంక్షల తో

మీ శేఖర్
ఏడీసీ



## చట్టం సాహితీ లోకం

95814 19999

### పున్నమి చంద్రుడు (ఇష్టపదులు)



1. కడలి నందున పుట్టి, గగనాన విహరించు
రాక విభుని నందపు రాక పున్నమి నందు
పరవశింప జేయును పరితోషంబు తోడ,
నిర్మలంబగు హేల నిరుద్వేగము నిచ్చు,
పూర్ణిమ రేయి నందు పూర్ణ కౌముదిఁ దలచి
చంద్రకాంతిని మ్రింగు చకిత చకోరాలు,
అలరుతేడు తుత్రిలు అద్భుత వెలుగును గని
కుముదినిసతి పొందును కొండాటంబు
"కృష్ణ"!!

2. నిండు పున్నమి నాడు పండువెన్నెలను గని,
అంతరిక్షంబులో అమృతకిరణుని జూపి
అమ్మ జూపుచుండెడి అనుగును మరువలేము,
అమ్మ ప్రేమకు చిన్నె అందమైన కైరవి,
చిన్న వయసు నందున పున్నమి చంద్రుని గని
పొందినట్టి నందము విందు భోజనంబగు,
నిండు జాబిల్లి తన నెలవెలుగును పంచుచు
ఎలమి నిచ్చును గదా ఇల జనులకు
"కృష్ణా"!!

డాక్టర్ కురవి వేంకట కృష్ణ శాస్త్రి, చెన్నై
---------

## చట్టం సాహితీ లోకం

95814 19999

### కాంగ్రెస్ కష్టజీవి.



కలియుగం... కలికాల
యుగం ఈ కలియుగంలో
కొందరి సేవకు పాత్రులై వారి
వెన్నెంటే ఉన్న వారినే...
ప్రక్కన పెట్టే పాడు యుగం..
బడా నాయకులమైన
మేము రాజ్యాలు ఏలే
రారాజులం కాకపోయినా
రాజకీయాల్లో మమ్ములను
రాణించలేని యుగం...
కొత్త తలుకులు వింతగా...
పాత మనుషుల పనులు
రోతగా... అన్నట్టు
కాంగ్రెస్ పార్టీలో...
శ్రమజీవులకు సుముఖ
స్థానం లేకపోయే....
కాంగ్రెస్ కష్టజీవులను
వక్ర చేష్టలతో వర్గాలుగా
చీల్చి అధికారాన్ని...
అందించలేని నాయకత్వం.
పార్టీలో మానవత్వం పలుచబడింది .
మళ్లీ పాత రోజులు రావాలి
నికార్సైన కాంగ్రెస్ కార్యకర్త
పాలనను చేతబట్టాలి.
జై కాంగ్రెస్. జై జై కాంగ్రెస్.

శ్రీ భార్గవ్ సైదులు,
పెంచికల్ దిన్నె,
9989023822.

## చట్టం సాహితీ లోకం

95814 19999

### జయతు..జయతు..మా భారతీ!

**(దేశ భక్తి గీతం)**



జయతు..జయతు..మా భారతీ.!
జయతు..సువిశాల ధరయిత్రీ
జయతు.భరత మాత..సు- ధాత్రి
జయతు..జయతు..మా భారతీ..!

ఆ సేతు హిమాచలం
కీర్తి వంతం..శక్తి శాలినీ
అనంత భారతం
ప్రాణ కోటి ..ముక్తి దాయనీ..!

వేద భరితం..శాంతి సహితం
సర్వ మత శోభినీ..
వేద పూజితం..పుణ్య చరితం
సకల నదీ పునీతం..భారతం..!

గంగోత్రీ..భాగీరధీ కేధార
సుర సేవితం..దేవగణ వందితం
శక్తి భారతం..ముక్తి భారతం
పవిత్ర భారతం..పావన చరితం..!

జయతు.జయతు..మా భారతం
జయతు ..జయతు..పుణ్య భారతం.

విజయకుమార్ గడియా
బెంగుళూరు.
----------

## చట్టం సాహితీ లోకం

95814 19999

### "గొర్రెపాటి,సొపాటిల అనుబంధం"



సొపాటి ది సహృదయమైతే
గొర్రెపాటి ది గొప్పమనసు

వీరి కులాలు వేరైనా
వీరి ఆశయాలు ఒక్కటే

వీరి ఇరువురి మధ్య
వయసు ఎంతో తేడా ఉంది

కానీ వీరి మనసులు ఒకటే
వీరి ఆలోచనలు ఒకటే

గొర్రెపాటి మానవతావాది
సొపాటి ప్రజాసంక్షేమ వాది !

వీరి మతాలు వేరైనా
వీరి మనోభావాలు ఒక్కటే

వారిద్దరిదీ ఒకటే ఊరు
అదే బ్రాహ్మణ కోడూరు

గొర్రెపాటి సాఫ్ట్వేర్ ఇంజనీర్
సొపాటి ఆర్టీసీ కండక్టర్

వారి వృత్తులు వేరువేరైనా
వారి ఆలోచనా విధానం ఒక్కటే !

వీరిలో ఒకరిది మతవాదం
ఇంకొకరికి హేతువాదం

వీరి భావాలు వేరువేరైనా
మనసు కలుపుకొని నడుస్తారు

వీరు ఇరువురు పుట్టింది
పల్లెటూరే అయినా!
వీరిది సాహితీ ప్రయాణం !

గొర్రెపాటి,సొపాటి ల
సాహితీ ప్రయాణం సాగాలి
కలకాలం దేదీప్యంగా
సాహిత్యం వారికి ఊపిరి
వీరి స్నేహబంధం కలకాలం
నిలవాలని ఆశిస్తూ..

రచన : సొపాటి ప్రభాకర్,
బ్రాహ్మణ కోడూరు గ్రామం
సాహితీ రత్న తెలుగుతేజం
నంది అవార్డుల గ్రహీత

## చట్టం సాహితీ లోకం

95814 19999



### ఇంటి మోసం

నమ్మిన వారి నడుమనే నాటకాలు నిశ్శబ్దంగా జరుగుతుంటే!
ఇంటి మోసం "నాకెందుకులే" అని ఊరంతా తలదాచుకుంటే!
ఒక గుడిసె కాలిపోతే పక్క గుడిసెలు బూడిదకాక ఉండగలవా?
దుర్మార్గులు దోపిడీలకు, దారుణాలకు దారులన్నీ తెరుచుకోరా?

వ్యక్తిగతమని విసిరిన మాటలు విషబీజాలై మొలకెత్తవా?
గడప దాటిన దౌర్జన్యాలు గ్రామమంతా పాకి మంచిని చెరచవా?
పూర్వికుల తీర్పులు ధర్మదీపమై పల్లెలో వెలుగులు పంచలేదా?
తప్పు చేసిన చేతుల ముందు మనం తలవంచుకొని బ్రతకాలా?

స్వార్థపు సంపద కోసం స్వజన బంధాలు చెరిపి చెలగాటాలాడుతున్నారు
అన్నదమ్ముల అనుబంధాలు ఆస్తి మంటల్లో కలిపి ఆటలాడుకుంటున్నారు
మోసపు ముఖాలు ధరించినవారు మంచోళ్ళుగా చలామణి అవుతున్నారు.
నిజాయితీని నిలబెట్టినవారు నిట్టూర్పులతో చివరకు మిగిలిపోతున్నారు.
అనైక్యత అనే అంధకారం అరాచకాలకు అండగా మారుతుంది
నాకెందుకని నిలిచిన జన మౌనమే మోసాలకు బలమవుతోంది
ఒక్కరి నష్టమే ఊరి దుర్గతి అన్న నిజం సమాజం మరిచిపోతోంది
చిన్ని రవ్వే చెలరేగి చుట్టుపక్కలన్న గుడిసెలను బూడిద చేస్తుంది

చట్టం పేరున చుట్టరికాల చాటున అతి తెలివిగా తిరిగే మూర్ఖులకు
నిజనిర్ధారణ నిలిచిపోతే నీతి సడలి అవినీతికి సుగమవుతుంది
సమాజం సత్యం వైపు నిలిస్తే ఇలాంటి దుష్టబలాలు కూలిపోవా?
మానవత్వం మేల్కొంటే మళ్లీ మంచిరోజులు ఇలలో చిగురించవా?

అనుభవంగా చెబుతున్నాను నేను, ఈ సమాజం మేలుకోవాలని,
ఇంటిలో చెడు చేసే వారికి సమాజంలో తలవంపులు ఎదురుకావాలని
చట్టం పేరు చెప్పి సమాజం కళ్ళు కప్పే సర్పాలను వదిలి వేయవద్దని
మనలో పొంచిన మోసగాళ్లను ఆపకుంటే శాంతికి ఇక స్థానం లేదని.

రచన: బిటవరం శ్రీమన్నారాయణ
ఎలుకూర్తి హవేలీ వరంగల్.

## చట్టం సాహితీ లోకం

95814 19999



### జాతీయ అన్నదమ్ముల దినోత్సవం 24-5-2026:



భవితకుభరోసా ఈ బంధం
భయము నకు ఆసరా ఈ బంధం
రక్త సంబంధమై ఉదయించు నది
స్నేహబంధమై కడదాక కాపు కాచునది

అవనిలో అపురూపబంధమైనది
అవనిలో అమ్మానాన్నలకు ప్రతి రూపం
అదుపులేని ప్రేమ బంధాల వలయం
సృష్టిలోమరువలేనిది రక్తసంబంధం
దేవ దానవులకు ఇష్టమైనది ఈ బంధం

తిరిగి రానిది మరు జన్మలలో లేదు ఈ బంధం
బహు బంధాలవలయం అన్నదమ్ములఅనుబంధం
కొందరికి ఒక ఒరం మరి కొందరికి శాపం
బాల్యం ఓ భారమై అన్న అన్నీ తానై పెంచిన వైనం
అనుబంధానికి బానిసైన ప్రేమ సైన్యం

అదో మమకారాల మాలిక అనుబంధాల ఏలిక
చిరు జగడాలు అలకలు బుజ్జగింపులమాలిక
బాల్యపు గుర్తులు మరపు రాని మజిలీలు
తోబుట్టువుల బంధం బంగారు భవితకుపునాది
అలుపు సొలుపు లేనిది కన్నవారినిమరిపిస్తుంది

ఉప్పెనలా ఉరకలే సేది తోబుట్టువుల అనుబంధం
ఏదైనా సాధనకు పునాది, త్యాగానికి చిరునామా
కష్టం సుఖం సమముగా చూసేది ఈ బంధం
ఎంగిలి పంచుకునేది బహు ఇష్టముగా ఆరగించే ది
కొందరికి కొరగాని కొ య్య గా మరేటి బంధం

కొందరికి అనురాగాల మమతలమాలిక.
దేవదేవులకు వరమైనదితోఅన్నదమ్ముల బంధం
అవనిలో అపురూపం అన్న దమ్ములఅనుబంధం.

డాక్టర్ కవికోకిల కొఠారి వెంకటరత్నం
కవి, రచయిత.
వి. కోట.
చిత్తూరు. జిల్లా.
9000169823

95814 19999
చట్టం సాహితీ లోకం

## ర్యాగింగ్ - రాక్షస క్రీడ

ఇది క్రీడ కాదు, రాక్షసులు ఆడే నెత్తుటి ఆట.
పరిచయం పేరుతో పరువు తీసే పందెం,
మోకాళ్లపై నిలిపి మనిషితనాన్నే మడతపెట్టే హేళన.
సిగరెట్‌తో చర్మం పై వాతలు పెట్టడం నీకు వినోదమా?
కాదు, అది మానవత్వం పై రాక్షసుడు వేసే గాయపు ముద్ర!

"దమ్ముంటే రా" అని అర్ధరాత్రి ఉరుకించి,
చిత్రీకరించి బెదిరించే నీచకృత్యం - ఆత్మను కోసే కరవాలం!
ఇది ఆట కాదు, ఆయువునే మింగే కాటు!

జూనియర్ రక్తంతో తిలకం దిద్దుకునే క్రూరత్వం,
పుస్తకం పట్టిన చేతిని విరిచి వికటాట్టహాసం చేసే వికృతం.
"ధనికుడా, పేదా" అని అంతరం చూపి, కులం పేరుతో కాటేసి,
కన్నవారి వృత్తిని వెక్కిరించి విషం చిమ్మే విద్వేషం.

ఇదేమి విద్యాలయం? కాదు, ఇది వధ్యశాల.
సరస్వతీ నిలయం కసాయిఖానాగా మారితే,
జ్ఞాన దేవాలయం శ్మశానంగా మారదా?

కళాశాల ప్రవేశ ద్వారం రాక్షసుల గుహగా మారింది,
వసతి గృహం నరక కూపంగా దిగజారింది.
భోజనశాల మూలన దుఃఖం దిగమింగే ఆక్రందనలు,
వసతి గదిలో ఫ్యాన్‌కు వేలాడే నిస్సహాయ దేహాలు.

జబుం కెమెరాలు చూసీ చూడనట్టు నటించే కబోధులు,
యాంటీ-ర్యాగింగ్ ప్రకటనలు గోడలకే పరిమితమైన కాగితపు పులులు.
యాజమాన్యం - ఫీజుల కాసులకే కళ్లున్న కుబేరుడు,
విద్యార్థుల ఆర్తనాదాలు చెవికెక్కని మూగ, చెవిటి పాలన.

తల్లి చేతి గాజులు అమ్మి ఉన్నత చదువుకు పంపిన కొడుకు,
తండ్రి పొలం కుదువపెట్టి కలలు కన్న కూతురు,
అప్పుల ఊబిలో కూరుకుపోయిన తల్లిదండ్రుల ఆశల పంటను
అర్ధంతరంగా తుంచేస్తోంది ఈ రాక్షస క్రీడ.

ఇంటికి ఉత్తరం రాయలేని గుండెకోత, ఫోన్ చేయలేని ప్రాణభయం.
"ఇంట్లో చెబితే చితి పేరుస్తాం" అనే రాక్షస శాసనం.
ఫలితం - ఒక తల్లి కొడుకు శవంపై పడి ప్రాణం విడిచింది,
ఒక తండ్రి పుత్రశోకం అనే శూలంతో నేలకొరిగాడు.

ఆలోచించు సీనియర్, నీ పౌరుషం ఒక ప్రాణం తీయడమేనా?
నీ ఆధిపత్యం ఒకరి చదువును చిదిమేయడమేనా?
నీ ఆనందం ఒకరి భవిష్యత్తును కాల్చి బూడిద చేయడమేనా?
నీ బలం ఒక అమాయకుడి కన్నీటి చుక్కేనా?

సీనియర్ అంటే దారి తప్పితే చేయందించి నడిపే దిక్సూచి కావాలి,
ఆపదలో అండగా నిలిచే అన్న కావాలి, అమృతం పంచే చేయి కావాలి.
జూనియర్ అంటే ఊడిగం చేయించుకునే బానిస కాదు,
ఇష్టం వచ్చినట్టు తొక్కే ఆటబొమ్మ కాదు, బలిచ్చే పశువు కాదు.
జూనియర్ అంటే భుజం భుజం కలిపి నడిచే తమ్ముడు,
గౌరవించదగిన సమాన సహచరుడు.

ర్యాగింగ్ లేని ప్రాంగణం ప్రతి విద్యార్థి జన్మహక్కు.
దాన్ని కాపాడుకోవడం మనందరి సామాజిక బాధ్యత, ధర్మయుద్ధం.
కళాశాల అంటే జ్ఞానం పండించే సారవంతమైన క్షేత్రం కావాలి,
రాక్షస క్రీడకు వేదికైన కురుక్షేత్రం కాదు.



ఇకనైనా రాక్షసపు బుసలు ఆపండి,
స్నేహహస్తం అందించి విశ్వాసపు వంతెనలు నిర్మించండి.
ఎగతాళి అనే కత్తిని ఒరలో దించి,
సౌభ్రాతృత్వపు పూలమాలలు వేయండి.

రేపటి పౌరుడు కళాశాల గడప తొక్కేటప్పుడు,
గుండెల్లో రాక్షస భయం కాదు, కళ్లలో కోటి ఆశల కాంతి ఉండాలి.
వీపున పుస్తకాల సంచి ఉండాలి,
అవమానాల శవభారం కాదు.
సాయంత్రం నవ్వుతూ ఇంటి గుమ్మం చేరాలి, శవపేటికలో చేరకూడదు.

మనం ఏకమై నిలిస్తే కళాశాల నందనవనం అవుతుంది,
మనం విడిపోతే అది రాక్షసుల క్రీడామైదానం అవుతుంది.
ర్యాగింగ్ అనే సామాజిక రుగ్మతను సమూలంగా పెకలిద్దాం,
మానవ మృగాలను సంస్కరించి మనుషులుగా మారుద్దాం!

భావితరాలకు భయం లేని, వెలుగులు విరజిమ్మే,
విశ్వాసం వెల్లివిరిసే విద్యా వాతావరణాన్ని అందిద్దాం.
"ర్యాగింగ్ రహిత భారత్" మన లక్ష్యం కావాలి -
అది కేవలం నినాదం కాదు, ప్రతి పౌరుని ప్రతిజ్ఞ కావాలి!

రచన: ఆనగల్లు మునిరత్నం
పూతలపట్టు, చిత్తూరు జిల్లా.
చరవాణి: 9963288544

# పెద్ది ప్రమోషన్స్.. పర్పుల్ లెహంగాలో మెరిసిన జాన్వీ కపూర్



పెద్ది సినిమా ప్రమోషన్లలో పర్పుల్ కలర్ లెహంగాలో జాన్వీ కపూర్ అందరి దృష్టిని ఆకర్షించారు. శనివారం భోపాల్ వేదికగా జరిగిన ఈ లైవ్ కాన్సర్ట్‌లో రామ్ చరణ్ తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సమయంలో ఆమె ధరించిన రాయల్ పర్పుల్ లెహంగా చాలా ప్రత్యేకంగా ఉంది. ఈ వేడుకలో జాన్వీ స్టైల్ మరియు ఆమె ట్రెడిషనల్ లుక్ సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది.

జాన్వీ కపూర్ స్టైలిష్ ట్రెడిషనల్ లుక్

జాన్వీ ధరించిన లెహంగాపై ఉన్న గోల్డ్ కలర్ జెరీ వర్క్ ఆమెకు రాజసం ఉట్టిపడేలా చేసింది. మెడలో ముత్యాల హారం మరియు చెవులకు జుమ్కాలు పెట్టుకుని ఆమె ఎంతో అందంగా కనిపించారు. చేతులకు ధరించిన డైమండ్ గాజులు ఆమె లుక్ ను మరింత పెంచాయి. సరళమైన మరియు ఆకర్షణీయమైన అలంకరణతో ఆమె అభిమానులను అలరించారు.

: భోపాల్ ఈవెంట్‌లో సందడి

రామ్ చరణ్ మరియు జాన్వీ కపూర్ కలిసి ఈవెంట్‌లో పాల్గొనడం అందరికీ కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. దేశవ్యాప్తంగా పెద్ది సినిమా ప్రమోషన్లకు వస్తున్న స్పందన ఈ కాన్సర్ట్ ద్వారా స్పష్టమైంది. జాన్వీ ఎంపిక చేసుకున్న దుస్తులు మరియు ఆమె అభినయం సినిమాపై అంచనాలను పెంచాయి. ఈ ఈవెంట్ ఫ్యాషన్ మరియు వినోదం కలగలిసి చాలా గ్రాండ్‌గా సాగింది.

# విజయ్ శంకర్ రిటైర్మెంట్ ప్రకటన




భారత ఆల్‌రౌండర్ విజయ్ శంకర్ దేశీయ క్రికెట్‌తో పాటు ఇండియన్ ప్రీమియర్ లీగ్ కు కూడా వీడ్కోలు పలికాడు. శుక్రవారం సోషల్ మీడియా ద్వారా తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని ప్రకటించిన ఈ తమిళనాడు క్రికెటర్, "కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవడం, మరింత క్రికెట్ ఆడడం" కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించాడు. 35 ఏళ్ల విజయ్ శంకర్ ఇటీవల 2025-26 సీజన్‌కు ముందు త్రిపుర జట్టులో చేరిన సంగతి తెలిసిందే. భారత జట్టుకు 2018-2019 మధ్య ప్రాతినిధ్యం వహించిన అతను 12 వన్డేలు, 9 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. మిడిల్ ఆర్డర్ బ్యాటర్‌గా, పార్ట్‌టైమ్ సీమర్‌గా జట్టుకు సేవలందించాడు. క్రికెట్ నా జీవితం".. భావోద్వేగ పోస్టు

రిటైర్మెంట్ ప్రకటిస్తూ చేసిన పోస్టులో విజయ్ శంకర్ భావోద్వేగానికి లోనయ్యాడు. "క్రికెట్ నా జీవితం. 10 ఏళ్ల వయసులో ఆట ప్రారంభించాను. 25 ఏళ్ల ప్రయాణంలో ప్రతి స్థాయిలో ఆడే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించడం నా జీవితంలో అత్యంత గర్వకారణం," అని పేర్కొన్నాడు. అలాగే బీసీసీఐ, భారత జట్టు, కోచ్‌లు, సహచర ఆటగాళ్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు. నాగ్‌పూర్‌లో జరిగిన భారత్ 500వ వన్డేలో చివరి ఓవర్ బౌలింగ్ చేయడం, 2019 ప్రపంచకప్‌లో తొలి బంతికే వికెట్ తీయడం వంటి క్షణాలు ఎప్పటికీ మరిచిపోలేనివని గుర్తుచేసుకున్నాడు.2019 వన్డే ప్రపంచకప్‌లో భారత జట్టులో చోటు దక్కించుకున్న విజయ్ శంకర్, వెస్టిండీస్‌తో మాంచెస్టర్‌లో జరిగిన మ్యాచ్ తర్వాత గాయంతో టోర్నీ నుంచి తప్పుకున్నాడు. కాలి వేలి గాయం కారణంగా ప్రపంచకప్ మధ్యలోనే వైదొలగడం అతని అంతర్జాతీయ కెరీర్‌కు పెద్ద దెబ్బగా మారింది. ఆ తర్వాత భారత జట్టులో స్థానం కోల్పోయిన విజయ్ శంకర్ మళ్లీ జాతీయ జట్టులోకి రాలేకపోయాడు. అయినప్పటికీ దేశీయ క్రికెట్, ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో తన ప్రయాణాన్ని కొనసాగించాడు. కుడిచేతి వాటం బ్యాటర్, కుడిచేతి సీమర్ అయిన విజయ్ శంకర్ 2012లో ప్రొఫెషనల్ క్రికెట్‌లో అరంగేట్రం చేశాడు. తన కెరీర్‌లో మొత్తం 77 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు, 112 లిస్ట్-ఏ మ్యాచ్‌లు, 159 టీ20లు ఆడాడు. అంతర్జాతీయ స్థాయిలో ఎక్కువ కాలం కొనసాగకపోయినా, దేశీయ క్రికెట్‌లో స్థిరమైన ఆల్‌రౌండర్‌గా గుర్తింపు సంపాదించాడు. ముఖ్యంగా తమిళనాడు క్రికెట్‌లో అతని సేవలు ప్రత్యేకంగా నిలిచాయి. వీడ్కోలు పలికిన విజయ్ శంకర్ ఇకపై కొత్త అవకాశాల వైపు అడుగులు వేయనున్నాడు. కోచింగ్, ఫ్రాంచైజీ క్రికెట్ లేదా విదేశీ లీగ్‌లలో అతను కనిపించే అవకాశాలు ఉన్నాయని క్రికెట్ వర్గాలు భావిస్తున్నాయి.

.........

# కోహ్లీ వండర్ఫుల్ బ్యాటింగ్



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఐపీఎల్ 2026 సీజన్ లో భాగంగా శుక్రవారం సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్ లో ఒక అద్భుతమైన ప్రపంచ రికార్డును బద్దలు కొట్టాడు. ఈ మ్యాచ్ లో వెంకటేష్ అయ్యర్‌తో కలిసి ఓపెనింగ్ వికెట్‌కు 60 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పిన కోహ్లీ, ఓవరాల్ గా టీ20 క్రికెట్ లో 211వ సారి యాభై లేదా అంతకంటే ఎక్కువ పరుగుల పార్ట్‌నర్‌షిప్‌లో భాగమయ్యాడు. ఈ ఘనతతో మెన్స్ టీ20 క్రికెట్ చరిత్రలోనే అత్యధిక యాభై ప్లస్ భాగస్వామ్యాల్లో నిలిచిన ప్లేయర్‌గా కోహ్లీ సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఈ లిస్ట్ లో ఇంగ్లండ్ మాజీ బ్యాటర్ అలెక్స్ హేల్స్ (210) రికార్డును ఆయన అధిగమించాడు. వెస్టిండీస్ లెజెండ్ క్రిస్ గేల్ 191 భాగస్వామ్యాలతో ఈ జాబితాలో ఐదో స్థానంలో ఉన్నాడు.ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్లు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బౌలర్లపై విరుచుకుపడ్డారు. నిర్ణీత 20 ఓవర్లలో ఎస్‌ఆర్‌హెచ్ 4 వికెట్ల నష్టానికి 255 పరుగుల భారీ స్కోరును బోర్డుపై ఉంచింది. ఓపెనర్ అభిషేక్ శర్మ 56 పరుగులతో మెరుపు ఇన్నింగ్స్ ఆడగా, మిడిలార్డర్ లో ఇషాన్ కిషన్ 79 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచారు. హెన్రిచ్ క్లాసెన్ 51 పరుగులతో రాణించాడు. ఇషాన్ కిషన్, క్లాసెన్ మూడో వికెట్‌కు కేవలం కొద్ది ఓవర్లలోనే 113 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని జోడించి ఆర్సీబీ బౌలింగ్ లైన్‌అప్‌ను దెబ్బతీశారు. బెంగళూరు బౌలర్లలో రసీఖ్ సలామ్ దార్ 52 పరుగులిచ్చి 2 వికెట్లు పడగొట్టాడు.ఇన్నింగ్స్ బ్రేక్ సమయంలో సన్‌రైజర్స్ హిట్టర్ హెన్రిచ్ క్లాసెన్ మాట్లాడుతూ, మొదట్లో టైమింగ్ దొరకక కొంచెం ఇబ్బంది పడ్డానని అంగీకరించాడు. జోష్ హేజిల్‌వుడ్ వేసిన ఒకే ఓవర్ లో 27 పరుగులు రావడంతో తన ఇన్నింగ్స్ ట్రాక్‌లోకి వచ్చిందని చెప్పాడు. టీమ్ రన్ రేట్ వేగంగా ఉన్నప్పుడు క్రీజులో ఎక్కువ బంతులు వేస్ట్ చేయలేమని, అందుకే గేర్ మార్చాల్సి వచ్చిందని వివరించాడు. ఈ సీజన్ లో మిడిలార్డర్ లో ఇషాన్ కిషన్‌తో కలిసి మంచి పార్ట్‌నర్‌షిప్స్ బిల్డ్ చేయడం జట్టుకు బాగా ప్లస్ అయిందని క్లాసెన్ పేర్కొన్నాడు. పిచ్ కాస్త స్లోగా ఉన్నప్పటికీ బ్యాటింగ్ కు అనుకూలించిందని అభిప్రాయపడ్డాడు.సన్‌రైజర్స్ హైదరాబాద్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రెండు జట్లు ఇప్పటికే ప్లేఆఫ్స్ బెర్త్‌లను కన్ఫర్మ్ చేసుకోవడంతో ప్లేయర్లు ఎలాంటి ఒత్తిడి లేకుండా ఫ్రీ మైండ్‌తో ఆడారు. మ్యాచ్ ఫలితం ఎలా ఉన్నా సరికొత్త ప్రయోగాలు చేయడానికి ఈ మ్యాచ్ పనికొచ్చిందని క్లాసెన్ చెప్పాడు. ఇంతటి భారీ స్కోరు సాధించడం వల్ల ఛేజింగ్ లో ప్రత్యర్థి జట్టు ఒత్తిడికి గురయ్యే అవకాశం ఉంటుందని విశ్లేషించాడు.

..........

# గైక్వాడ్ పై భారీ జరిమానా



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ లో చెన్నై సూపర్ కింగ్స్ ప్రయాణం చేదు జ్ఞాపకంతో ముగిసింది. గురువారం గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్ లో శుభ్‌మన్ గిల్ టీమ్ చేతిలో 89 పరుగుల తేడాతో ఓడిపోయిన సీఎస్‌కే, ప్లేఆఫ్స్ రేసు నుండి అధికారికంగా నిష్క్రమించింది. ఈ ఘోర పరాజయం తర్వాత చెన్నై జట్టుకు ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ మరో షాక్ ఇచ్చింది. మ్యాచ్ లో నిర్ణీత సమయానికి ఓవర్ల కోటాను పూర్తి చేయనందుకు కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్‌కు రూ. 24 లక్షల భారీ జరిమానా విధించింది. ఈ సీజన్ లో చెన్నై జట్టుకు ఇది రెండో తప్పు కావడంతో కెప్టెన్‌తో పాటు ప్లేయింగ్ ఎలెవన్ లోని మిగతా ఆటగాళ్లందరిపైనా పెనాల్టీ పడింది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన మ్యాచ్ 66 లో ఐపీఎల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌లోని ఆర్టికల్ 2.22 ప్రకారం కనీస ఓవర్ రేట్ నిబంధనను సీఎస్‌కే ఉల్లంఘించింది. అంతకుముందు లీగ్ లోని 18వ మ్యాచ్ లో కూడా ఈ టీమ్ ఇదే తప్పు చేసింది. రెండోసారి నిబంధనలు అతిక్రమించినందుకు కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్‌కు రూ. 24 లక్షల ఫైన్ విధించగా, మ్యాచ్ ఆడిన మిగిలిన టీమ్ మెంబర్స్ అందరికీ, ఇంపాక్ట్ ప్లేయర్‌తో సహా ఒక్కొక్కరికి రూ. 6 లక్షలు లేదా వారి మ్యాచ్ ఫీజులో 25 శాతం (ఏది తక్కువైతే అది) జరిమానాగా ప్రకటించారు. ఈ మేరకు ఐపీఎల్ యాజమాన్యం అధికారిక ప్రకటన విడుదల చేసింది.ఈ మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్ నిర్దేశించిన 230 పరుగుల భారీ టార్గెట్‌ను ఛేజ్ చేసే క్రమంలో చెన్నై సూపర్ కింగ్స్ బ్యాటింగ్ లైనప్ పూర్తిగా విఫలమైంది. ఇన్నింగ్స్ ఆరంభంలోనే వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ పరుగులేమీ చేయకుండా గోల్డెన్ డక్‌గా అవుట్ కావడంతో జట్టు భారీ దెబ్బతింది. మిడిలార్డర్ బ్యాటర్ శివమ్ దూబే కేవలం 17 బంతుల్లో 47 పరుగులతో మెరుపు ఇన్నింగ్స్ ఆడి కాసేపు ఆశలు రేకెత్తించినా, మిగతా ప్లేయర్స్ నుండి సపోర్ట్ లభించలేదు. దీంతో చెన్నై ఘోర పరాజయాన్ని చవిచూసి టోర్నమెంట్ నుండి అవుట్ అయింది.ఈ పరాజయంతో చెన్నై సూపర్ కింగ్స్ ఈ ఏడాది లీగ్ నుండి నిష్క్రమించింది. లెజెండరీ ప్లేయర్ ఎంఎస్ ధోనీ భవిష్యత్తుపై ఇంకా స్పష్టత రాని తరుణంలో, చాలా మంది కీలక ఆటగాళు తమ ఫామ్‌ను నిరూపించుకోవడంలో ఘోరంగా విఫలమయ్యారు. ఈ ఓటమి, ప్లేఆఫ్స్ రేసు నుండి తప్పుకోవడం వంటి పరిణామాల నేపథ్యంలో వచ్చే ఐపీఎల్ సీజన్ నాటికి చెన్నై టీమ్ మేనేజ్‌మెంట్ జట్టులో భారీ మార్పులు చేసే అవకాశం కనిపిస్తోంది. కొత్త బ్లూప్రింట్ తో జట్టును రీబిల్డ్ చేయడానికి సీఎస్‌కే యాజమాన్యం కసరత్తులు ప్రారంభించనుంది.

# చరిత్ర సృష్టించిన హెన్రిచ్ క్లాసెన్

సౌతాఫ్రికా మాజీ బ్యాటర్, సన్‌రైజర్స్ హైదరాబాద్ స్టార్ ఆటగాడు హెన్రిచ్ క్లాసెన్ అరుదైన ఘనత సాధించాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో 600 పరుగుల మైలురాయిని చేరుకున్నాడు. శుక్రవారం ఉప్పల్ వేదికగా ఆర్సీబీతో జరిగిన మ్యాచ్‌లో 51 పరుగులు చేయడం ద్వారా ఈ మైలురాయిని అందుకున్నాడు. ఈ నేపథ్యంలో ఓ టీ20 టోర్నమెంట్‌లో 4వ స్థానం లేదా అంతకంటే దిగువన బ్యాటింగ్ చేస్తూ 600కి పైగా పరుగులు చేసిన తొలి క్రికెటర్‌గా క్లాసెన్ చరిత్ర సృష్టించాడు.ఆర్సీబీ మ్యాచ్‌కు ముందు హెన్రిచ్ క్లాసెన్ 4వ స్థానం లేదా అంతకంటే తక్కువ స్థానంలో బ్యాటింగ్ చేస్తూ 13 ఇన్నింగ్స్‌లలో 555 పరుగులు సాధించాడు. ఆర్సీబీతో జరిగిన మ్యాచ్‌లో 4వ స్థానంలో ఆడిన క్లాసెన్ కేవలం 24 బంతుల్లోనే మెరుపు వేగంతో 51 పరుగులు చేసి ఈ టోర్నమెంట్‌లో 600 పరుగులను పూర్తి చేసుకున్నాడు. ఈ క్రమంలోనే రిషబ్ పంత్‌ను అధిగమించాడు. ఐపీఎల్ 2018లో పంత్ 11 ఇన్నింగ్స్‌లలో 579 పరుగులు చేశాడు. ఈ పరుగులు నాలుగు లేదా నాలుగు కంటే దిగువన స్థానాల్లో బ్యాటింగ్ చేస్తూ సాధించాడు.

Edited, Published and Owned by Baddala LaKshmi Narayana, and Printed at BADDAL Publications, #B.No.28/07, R.G.K. Apartments, Bellary Road, Kurnool - 518 003. A.P.
Editor Baddala Lakshmi Narayana, Redg. No. APTEL/2011/40367. chattamnews@gmail.com. baddalpublications@gmail.com. Cell: 916000 3999 / 4999 / 5999


చట్టం చిత్రం




Edited, Published and Owned by Baddala LaKshmi Narayana, and Printed at BADDAL Publications, #B.No.28/07, R.G.K. Apartments, Bellary Road, Kurnool - 518 003. A.P.
Editor Baddala Lakshmi Narayana, Redg. No. APTEL/2011/40367. chattamnews@gmail.com. baddalpublications@gmail.com. Cell: 916000 3999 / 4999 / 5999